మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 10.05.2026 | సంపుటి : 01 | సంచిక : 124 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 10.05.2026 | Volume : 01 | Issue :124 | Pages : 12 | Cost : 2/- |







# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

**ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం**

**ప్రమాణం చేయించి గవర్నర్ ఆర్ఎన్ రవి**

**హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు**

**చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు**





**కోల్‌కతా, మే 9 :**పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా,

మిగతా2లో...

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

## - తమిళనాడు కొత్త సిఎంగా విజయ్

**విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు**

**నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం**

**మద్దతు లేఖలు సమర్పణ..గంటన్నరకు పైగా చర్చలు**

**గవర్నర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత**

**13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన**

**ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం**




# నేడు ప్రధాని మోడీ రాక

**నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు**



**హైదరాబాద్,మే 9** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు

మిగతా2లో...



# 11వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

**- జిల్లా కాలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్,మే 9 :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను

మిగతా2లో...

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

**- పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు**

**- రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్**

**- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్**




**హైదరాబాద్,మే 9 :** ఆధునీకరణ, పట్టణీ కరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే

మిగతా2లో...



# భూముల ధరల పెంపు నిర్ణయం

**- రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్**

**హైదరాబాద్,మే 9 :** భూముల ధరల సవరణ నిర్ణయంతో తెలంగాణలో రిజిస్ట్రేషన్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. స్థిరాస్తుల మార్కెట్ విలువ పెంచేందుకు కసరత్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విలువలు పెరగకముందే రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు

మిగతా2లో...

# బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

**- మైనార్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఫిర్యాదు**



**హైదరాబాద్,మే 9 :**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్

మిగతా2లో...

# లేగదూడను రక్షించే క్రమంలో తెగింపు

**బావిలో పడిప్రాణాలు కోల్పోయిన తండ్రీ కొడుకులు**



**ములుగు,మే 9 :**ప్రమాదవశాత్తు బావిలో పడ్డ లేగదూడను రక్షించే క్రమంలో తండ్రీ కొడుకులిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. తండ్రీ కొడుకులైన రస్పుత్ రాజు, పవన్‌లు కర్లపల్లి గ్రామంలోని సుమారు 35 అడుగుల లోతైన బావిలో లేగదూడ పడిపోవడంతో దానిని కాపాడేందుకు ఆ బావిలోకి దిగారు. అయితే ఇద్దరూ ఒకే తాడుతో బావిలోకి దిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తాడు ఒక్కసారిగా తెగిపోవడంతో ఇద్దరు బావిలో పడిపోయి నీటిలో చిక్కుకున్నారు. గోవిందరావుపేట సీఐ దయాకర్, ఎస్సై తాజుద్దీనులు

మిగతా2లో...

# అనిల్ అంబానీ కార్యాలయాల్లో సిబిఐ సోదాలు




**ముంబై,మే 9 :** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన కార్యాలయాల్లో సీబీఐ సోదాలు చేపట్టింది. అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ కంపెనీలైన రిలయన్స్ టెలికాం లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ లిమిటెడ్, రిలయన్స్ హోమ్‌లిమిటెడ్‌లపై నమోదైన కేసులకు సంబం ధించి ఈ సోదాలు జరిపినట్లు తెలుస్తోంది. బ్యాంక్ మోసం కేసులో ముంబయిలోని ఆయనకు సంబంధించిన 17 ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించినట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) శనివారం తెలిపింది. కంపెనీల డైరెక్టర్ల నివాసాలు మధ్యవర్తిత్వం వహించిన సంస్థల కార్యాలయాల్లోనూ సోదాలు జరుపుతున్నట్లు సీబీఐ అధికారులు వెల్లడించారు. ఒకే చిరునామా నుంచి పలు మధ్యవర్తి కంపెనీలు పనిచేస్తున్నట్లు గుర్తించామని.. దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయల మోసాలకు పాల్పడినట్లు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్‌పై ఇప్పటికే ఏడు కేసులు నమోదయ్యాయి.

# బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

వివరాలు 2లో

# కోమటిపల్లి రైల్వే సొరంగ మార్గం

**- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని**

వివరాలు 2లో

# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

(మొదటి పేజీ తరువాయి)

రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహితుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు. గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

**చెన్నై, మే 9:** తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ అపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది.

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఫ్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్–2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## భూముల ధరల పెంపు నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు చొరవ చూపుతున్నారు. ఈ నెల 12 నుంచి 15 వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అదనంగా పని చేయనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పనివేళలుగా ప్రభుత్వం నిర్ణయించింది. రిజిస్ట్రేషన్లకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌న గర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీ నగర్, శేరిలింగం పల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో అదనపు పనివేళలు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. అవసరమైతే మరింత సమయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

**అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు**

**కెసిఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం**

**బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**



**సిద్దిపేట,మే 9:** కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024–25 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025–26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతుందా అని ప్రశ్నించారు. నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బడ్జెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనునలకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

# నేడు ప్రధాని మోడీ రాక

(మొదటి పేజీ తరువాయి)

బయలుదేరుతారు.ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి.

ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు

# బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

# బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

**● అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం**



**కోల్‌కతా,మే 9 :** పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహే నేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు.

# 11వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియం లో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్యా శాఖ కమిషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లేగదూడను రక్షించే క్రమంలో తెగింపు

(మొదటి పేజీ తరువాయి)

పవన్ మృతదేహం కోసం గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు కొనసాగిస్తున్నారు. తండ్రీకొడుకులు గొప్ప మనుసుతో ఓ మూగజీవిని రక్షించాలనుకుని ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కోమటిపల్లి రైల్వే సొరంగ మార్గం

**- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని**

**వరంగల్,మే 9** కాజీపేట రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని మూడో లైన్, కోమటిపల్లి భూగర్భ రైల్వే సొరంగ మార్గాన్ని ప్రధాని నరేంద్రమోదీ హైదబాదాద్ నుంచి వర్చువల్‌గా ఆదివారం ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర దక్షిణ భారతానికి ముఖద్వారమైన కాజీపేట రైల్వే జంక్షన్ సమీపంలోని కోమటిపల్లి వద్ద రైలు ట్రాఫిక్‌కు చెక్ పెట్టేందుకు రైల్వే శాఖ భూగర్భ సొరంగం మార్గం నిర్మించారు. దీంతోపాటు సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట–బలార్షా, కాజీపేట– విజయవాడ సెక్షన్‌లో రైళ్ల రద్దీకి అనుగుణంగా 421 కిలో మీటర్ల మూడో లైన్‌ను ఏర్పాటు చేశారు. గ్రాంట్ ట్రంక్ రూట్‌లో ఢిల్లీ–సికింద్రాబాద్, విజయవాడ సెక్షన్‌లో రైళ్ల రద్దీని తగ్గించేందుకు రైల్వేశాఖ దాదాపు 12 ఏళ్ల కాలంలో దాదాపు రూ.4015 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసింది.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# శ్రీశైలం దేవస్థానం మే 11న సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 9 (ప్రజావాణి):**సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా మే 11వ తేదీన దేవస్థానంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలియజేశారు.సోమనాథ ఆలయంపై దాడి జరిగి 1000 సంవత్సరాలు మరియు దాని పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారతప్రభుత్వ సాంస్కృతికశాఖ దేశవ్యాప్తంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరున పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.ఇందులో భాగంగా రాష్ట్ర దేవదాయశాఖ ఉత్తర్వుల మేరకు మే 11వ తేదీన శ్రీశైలదేవస్థానంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈసందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లుగా వారు తెలియజేశారు. ఇందులో భాగంగానే మే 11 వ తేదీన ఉదయం గం. 7.00ల నుంచి గంగాధరమండపం వద్ద



కలశయాత్ర ఉంటుందన్నారు.గంగాధరమండపం ప్రారంభమయ్యే ఈ కలశయాత్ర నందిమండపం వరకు, అక్కడి నుంచి మల్లికార్జునసదన్ మీదుగా బయలువీరభద్రస్వామి ఆలయం వరకు మరియు అక్కడి నుంచి తిరిగి గంగాధర మండపం వరకు ఈ కలశయాత్ర నిర్వహించబడుతుందన్నారు. అనంతరం పంచాక్షరీ మంత్రలేఖనానికి భక్తులకు పుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారు.తరువాత గంగాధర మండపం వద్ద గల ఏర్పాటు చేయనున్న వేదికపై గం. 10.00లకు ఎల్.ఈ.డి స్క్రీన్ నందు జాతీయ కార్యక్రమ ప్రదర్శన ఉంటుందన్నారు.కాగా సాయంకాలం గంగాధర మండపం వద్ద ఏర్పాటు చేయనున్న వేదిక వద్దనే గం.5.30ల నుంచి శివభజనలు, భక్తిరంజని కార్యక్రమాలు ఉంటాయన్నారు. తరువాత సాయంత్రం గం. 6.30లకు ఓంకారం ప్రాశస్త్యంపై ధార్మిక ప్రవచనం అనంతరం ఓంకార మంత్రజపం ఉంటుందన్నారు. కార్యక్రమం అనంతరం రాత్రి గం. 7.30ల నుంచి పేరిణి శివతాండవం ప్రదర్శన ఉంటుందన్నారు.కావున భక్తులందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారివారు తెలియజేశారు.

# కుమురం భీమ్ జిల్లాలో ఇంటి పనివారు, అద్దెదారుల వివరాలు పోలీస్ స్టేషన్‌లో నమోదు తప్పనిసరి : ఎస్పీ నితికా పంత్



**కుమురం భీమ్ ఆసిఫాబాద్** జిల్లా పరిధిలోని ఇంటి యజమానులు తమ ఇళ్లలో పనిచేసే వంట మనుషులు, డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులు, సహాయకులు తదితరుల పూర్తి వివరాలను సమీప పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేయించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశించారు. అలాగే ఇళ్లలో లేదా భవనాల్లో అద్దెకు ఉంటున్న వారి వివరాలను కూడా ముందస్తుగా పోలీసులకు తెలియజేసి వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇటీవలి భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇంటి పనుల కోసం నియమించుకునే వ్యక్తుల ఆధార్ కార్డు, ఫోటో, ప్రస్తుత చిరునామా, మొబైల్ నంబర్ తదితర వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయడం ద్వారా అనుమానాస్పద ఘటనలను ముందుగానే గుర్తించి నివారించవచ్చన్నారు. ముఖ్యంగా నేపాల్‌కు చెందిన వర్కర్లను నియమించుకునే సందర్భంలో పూర్తి స్థాయి ధృవీకరణ అనంతరం మాత్రమే ఉద్యోగంలోకి తీసుకోవాలని, వారి వివరాలు తప్పనిసరిగా పోలీస్ రికార్డుల్లో నమోదు కావాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తోందని, ఇంటి యజమానులు పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె కోరారు.

# అభివృద్ధికి సహకరించండి -- పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వండి:

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 09:**పెద్దపల్లి మండలం పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో రూ. 82 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బైపాస్ రోడ్డు పనులకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టడం అభినందనీయమని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి రూ. 82 కోట్లతో బైపాస్ రోడ్డు మంజూరు చేయడం శుభ సూచకమని పేర్కొన్నారు.పెద్దపల్లి అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఆయన వివరించారు. బస్సు డిపో, జిల్లా కోర్టు భవనం, డబుల్ లైన్ రోడ్ల నిర్మాణం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, మినీ ట్యాంక్ బండ్ల నిర్మాణం, బ్యాడ్మింటన్ కోర్టులు, నూతన వాటర్ ట్యాంకులు, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, మండలాల నుండి జిల్లా కేంద్రానికి సులభ రవాణా కోసం డబుల్ రోడ్ల అభివృద్ధి వంటి పలు పనులు జరుగుతున్నాయని తెలిపారు.అమృత్ పథకం ద్వారా



మంచి నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి ప్రజల తాగునీటి అవసరాలను తీర్చుతున్నామని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణం మరియు సుల్తానాబాద్ పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పెద్దకల్వల నుండి నిట్టూరు, చందపల్లి మీదుగా అప్పన్నపేట వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర డబుల్ లైన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్‌తో కూడిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం



ఆనందదాయకమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు, స్థానిక సర్పంచులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నాయక్ తండలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**ప్రజావాణి శాయంపేట:**మండలంలోని సూర్య నాయక్ తండలో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో గ్రామాన్ని మార్మోగించారు.శోభాయాత్రలో హనుమాన్ విగ్రహాన్ని అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని భక్తి పరవశంలో మునిగిపోయారు.భజనలు నిర్వహిస్తూ శోభాయాత్రను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కొనసాగింది అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం ప్రశాంతంగా సాగేందుకు స్థానికులు, నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి బానోతు రాజు, మాలోతుభాష,రాజు,భాస్కర్,రమేష్, జర్పుల రాజు, బానోతు అరుణ్ భక్తులు పాల్గొన్నారు.

# “ఏటా 2 కోట్ల ఉద్యోగాలు” హామీ ఏమైంది..?

- తెలంగాణకు ఇచ్చిన హామీలు ఎక్కడ..?
- మోదీ ప్రభుత్వంపై ఏఐవైఎఫ్ మండిపాటు

**బెజ్జంకి, మే 9 (ప్రజావాణి):**దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో అఖిల భారత యువజన సమాఖ్య సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల సమితి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలువెల్లువెత్తుతున్నాయి, తెలంగాణ ప్రజలకు, యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మోసం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ బెజ్జంకి మండల కేంద్రంలో ప్రధాని మోదీకి బహిరంగ లేఖ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐ వై ఎఫ్ బెజ్జంకి మండల ప్రధాన కార్యదర్శి దొంతరవేణి మహేష్ మాట్లాడుతూ.. 2014 ఎన్నికల సమయంలో ప్రతి ఏడాది “2



కోట్ల ఉద్యోగాలు” కల్పిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదనీ,దేశంలో నిరుద్యోగంపెరుగుతున్నప్పటికీ ఖాళీ ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయకుండా కాంట్రాక్టు విధానాన్నిప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.తెలంగాణ విభజన చట్టంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను కూడా కేంద్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కాలేదని, ఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయాల పూర్తి స్థాయి అభివృద్ధి జరగలేదని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వకపోవడం, తెలంగాణ యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు.భారత రైల్వేలో “Manpower Rationalisation 2026--27” పేరుతో వేలాది పోస్టులను తగ్గించే నిర్ణయం తీసుకోవడం దారుణమని ఏఐవైఎఫ్ ఖండించింది. యువత భవిష్యత్తుతో, తెలంగాణ ప్రజల ఆశయాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలు ఆడితే ఊరుకోబోమని హెచ్చరించింది. ప్రజా వ్యతిరేక, యువత వ్యతిరేక విధానాలను ఉపసంహరించకపోతే ఆందోళనలు, నిరసనలు మరింత తీవ్రతరం చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు బోనగిరి శ్రావణ్, రొడ్డ చరణ్, అంతటి సురేష్, ఆలీసబ్, బాలమల్లు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకు రోడ్డు వద్ద వాహనాల రద్దీతో ప్రజలకు ఇబ్బందులు



**మంతిని. మన ప్రజావాణి.** మంథని లో అంబేద్కర్ చౌరస్తాలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంబేద్కర్ చౌరస్తా పక్కన ఉన్న షాపులను తొలగించి రోడ్డు వెడల్పు కార్యక్రమం మొదలు పెడితే ప్రయాణికులకు వాహనాలకు ఎలాంటిగా ఇబ్బంది లేకుండా ఉంటుంది చౌరస్తా చిన్నగా ఉండేసరికి భారీ వాహనాలు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది రోడ్డు వెడల్పు లేక రోడ్డు పక్కకు చిన్న చిన్న వ్యాపారులు తోపుడు బండ్లు పెట్టుకునేసరికి రోడ్డు ఇరకాటంగా ఉంది కాబట్టి అధికారులు స్పందించి అంబేద్కర్ చౌరస్తా ప్రక్కలకున్న షాపులను తొలగించాలని స్థానికులు అంటున్నారు దీనివల్ల వాహనాలు సులభంగా వెళ్లగలవు అలాగే రోడ్డు పక్కన నిలిపి వాహనాలపై చర్యలు తీసుకోవాలని చెప్తున్నారు ప్రజల భద్రత మరియు సౌకర్యం దృష్ట్యా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు

# జనగణన ప్రతి పౌరుడి బాధ్యత - అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి

- జనగణన పై అవగాహన వాక్ ర్యాలీ ని ప్రారంభించి పాల్గొన్న అదనపు కలెక్టర్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.జనగణనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నుండి జడ్పీ సెంటర్ వరకు నిర్వహించిన జనగణన అవగాహన వాక్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, క్రీడాకారులు, ప్రజలు, వాకర్స్ తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన విధానం మే 10 వరకు జరుగుతుందని, ఈ స్వీయ గణనలో స్వచ్ఛందంగా నమోదు చేసుకోసుకొని, ఈ స్వీయ నమోదు శాతాన్ని మరింతగా పెంచాలని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. మే 11వ తేదీ నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఈ వివరాలు అంతా కూడా గోప్యంగా ఉంటుందని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, ప్రజలు




ఎటువంటి భయం పడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన సహాయ కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.జిల్లాలోని ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక,



ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు.దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, “మన సమాచారం -- మన భవిష్యత్తు” అనే భావనతో ప్రతి ఒక్కరూ జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాస్, డీఎస్డీవో సునీల్ రెడ్డి, ఎస్ఓ శ్రీధర్, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసన సభ్యుడు దాసరి మనోహరెడ్డి







**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 09**పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పరా మర్శించారు.ఈరోజు హనుమంతునిపేట గ్రామాన్ని సందర్శించిన ఆయన,మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.భయ్యా నరసయ్య కుమారుడు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.బండి సతీష్ కుమారుడు మృతి పట్ల కుటుంబ సభ్యులను ఓదార్చారు.కందుల సదానందం తల్లి మృతి సందర్భంగా సంతాపం తెలిపారు.బొంగోని రాజేందర్ అమ్మమ్మ మృతి పట్ల ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు.గుర్రం అరవింద్ తండ్రి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

# ఎవరైనా దాతలు ఉంటే ఆర్థిక సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి



**జమ్మికుంట మే 9( ప్రజావాణి):**జమ్మికుంట మండలం ధర్మారం గ్రామనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులుఎండి సలీం పాషా ఏజీ 44 ఇతనికి ఇటీవల అనగా తేదీ 04/05/2026 రోజున ఉదయము హుజురాబాద్ నుంచి జమ్మికుంట కు వస్తున్న మార్గమధ్యలో రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయాలు అయినవివెంటనే అమృత హాస్పిటల్ న్యూరో కేర్ హన్మకొండ కు తీసుకపోవడం జరిగిందితలకు బలమైన గాయం అయినది రక్తం గడ్డ కట్టడం జరిగినది తలకు సర్జరీ చేసినారుప్రస్తుతం వెంటి లేటర్ పై చికిత్స పొందుతూ అపాస్మారక స్థితిలో చావు బ్రతుకుల మధ్య ఉన్నాడుఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు, బీద కుటుంబనికి చెందినవాడు. కావున మీరు ఎవరైనా తోచిన సహాయం సాయం చేయాలని కోరుకుంటున్నాము ఎవరైనా దాతలు ఉంటే ఈ కింది నెంబరుకు డబ్బులుపంపించగలరుమొహమ్మద్ అహ్మద్ పాషా ఈ నంబరుకు ఫోన్ పే గూగుల్ పే చేయగలరు ఈ కింద ఉన్న నంబర్ కు 9618887420

# కాంగ్రెస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు గా కొడాలి గోవిందరావు



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మే 9 శనివారం.:**నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా కొడాలి గోవింద రావు ను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రకటన విడుదల చేశారు.తనను నమ్మి అధ్యక్షుడు గా నియమించినందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి గోవింద రావు కృతజ్ఞత తెలిపారు.

ఆదివారం , మే 10, 2026 | దిన పత్రిక ప్రజావాణి తెలుగు డైలీ | 4

# ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించిన గోదావరిఖని 1 టౌన్ పోలీసులు

● రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు అవగాహన





**ప్రజావాణి//గోదావరిఖని** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్, రమేష్‌నగర్ తదితర ప్రాంతాల్లో గోదావరిఖని1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలు,రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రతి వాహనదారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్,ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి వాహన సంబంధిత పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం తగ్గించుకోవచ్చని వివరించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం,సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,మైనర్ల చేత వాహనాలు నడిపించడం వంటి ప్రమాదకర చర్యలు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి పై రైతు వారం



**గరిడేపల్లి ప్రజావాణి మే 9** గరిడేపల్లి మండలం రాయినిగూడెంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ రైతు వారం అనే ప్రోగ్రామ్ను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం రాయినిగూడెం గ్రామం సూరల్ దేవి చెరువు దగ్గర ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం ను సర్పంచి గుండు రామంజి గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం కి ముఖ్య అతిథిగ ఇరిగేషన్ EE రామ్ కిషోర్ DE నవికాంత్ మేళ్లచెరువు చింతలపాలెం DE హరి కృష్ణ హుజూర్నగర్ మఠంపల్లి DE వెంకటేశ్వర్లు AE లు జీవన్ కుమార్ వీరబాబు సిద్దార్థ ఉప సర్పంచ్ పిడమర్తి నాగరాజు మాజీ ఎంపిటిసి సందీప్ మాజీ సర్పంచ్ కడప దేవదానం కార్యదర్శి సునీత గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు శంభయ్య గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు అమరారపు కర్ణాకర్ గుండు గురవయ్య త్రిమెతిరాజు కంపాటి రాజు వర్క్ ఇన్స్పెక్టర్లు లస్కార్లు గ్రామంలోని రైతులు గుండు వీరస్వామి గుండు అశోకు గుండు నరేష్ గుండు ప్రవీను గుండు అంజయ్య మేకపోతుల రాంబాబు కుక్కడపు శ్రీను మేకపోతుల బాలయ్య గుండు అంజయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిద

# జగదాంబ సేవాలాల్ ఆశీస్సులతో తండా అభివృద్ధికి కృషి చేస్తా.

● శివన్న గూడెం తండా ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్.





**కొండాపూర్ మే 09 (ప్రజావాణి):** మండలంలోని శివన్న గూడెం తండాలో జగదాంబ సేవాలాల్ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు సంగారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు తండా ప్రజలు, యువకులు లంబాడ సంప్రదాయ వస్త్రధారణతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లంబాడ సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా తండాలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో తండా ప్రజలు తనకు మంచి మెజార్టీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, తండా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. అలాగే జగదాంబ సేవాలాల్ ఆలయ అభివృద్ధికి కూడా తన వంతు సహాయం అందిస్తానన్నారు.జగదాంబ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద్, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, దేవేందర్, మల్లేశం, సర్పంచ్‌లు అర్జున్ నాయక్, రాంచందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తులకు ముస్లిం సోదరుడి సేవ



**నల్లబెల్లి, మే 9 ప్రజావాణి:** నారక్కపేటలో హనుమాన్ స్వామి భక్తులకు ప్రతిరోజూ ఉచితంగా నీటిని అందిస్తూ ముస్లిం సోదరుడు ఎండి బషీర్ చూపుతున్న సేవాభావం అందరినీ ఆకట్టుకుంటోంది. నవమి నుండి నిరంతరంగా వాటర్ సప్లై చేస్తూ భక్తుల అవసరాలను తీర్చడంలో ఆయన ముందుంటున్నారు.మతానికి అతీతంగా మానవతను నిలబెట్టిన బషీర్ సేవలు గ్రామంలో సామరస్యానికి ప్రతీకగా మారాయి. భక్తుల సేవలో నిజమైన అంకితభావం ఎలా ఉండాలో బషీర్ చూపిస్తున్నారని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.నారక్కపేట హనుమాన్ భక్త మండలి ఆయన సేవలను ప్రత్యేకంగా అభినందించింది.

# ధాన్యం అన్‌లోడింగ్‌ను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలి:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రైస్ మిల్లుల్లో హమాలీల సంఖ్యను వెంటనే పెంచాలి -- ఆదేశం
- ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేసి రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలి
- వర్షాల నేపథ్యంలో ధాన్యం రక్షణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- జిల్లాలోని రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 09:**జిల్లాలో ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ సమీపంలోని అన్నపూర్ణ రైస్ మిల్, పెద్దకాల్వల వద్ద ఉన్న రాధాకృష్ణ రైస్ మిల్, సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్ గ్రామ సాయి తేజ రైస్ మిల్, పూసాల గ్రామంలోని కళ్యాణి రైస్ మిల్, కాట్నపల్లి గ్రామంలోని గౌరీనాథ్ రైస్ మిల్, మమతా రైస్ మిల్, సదాలక్ష్మి రైస్ మిల్, లక్ష్మీ గణపతి రైస్ మిల్, అలాగే పూసాల గ్రామంలోని పరమేశ్వర రైస్ మిల్లులను ఆకస్మికంగా సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్, నిల్వలు, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ల జారీ తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైస్ మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను వెంటనే పెంచి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే తరలిస్తున్న నేపథ్యంలో మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించరాదని స్పష్టం చేశారు.ట్రక్ షీట్లు వెంటనే జారీ చేయాలని, ట్యాబ్ ఎంట్రీలను 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాబోయే రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా రైస్ మిల్లులు మరియు కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా నిల్వ ఉంచాలని, అవసరమైన రవాణా వాహనాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ఈ తనిఖీల్లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాయకుల కౌన్సిలర్ల కనుసైగల్లో మున్సిపల్ మడిగెలు...?

- మున్సిపల్ కు రెంటు కట్టేది తక్కువ దొబ్బేది ఎక్కువ..?
- ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు..?
- మున్సిపల్ మాడిగెలపై నాయకుల లీడర్ల హవా..?
- మున్సిపాలిటీ నిధులకు గండి కొడుతున్న నాయకులు...?
- మరికొన్ని మడిగెలు ఖాళీగా ఉండడం గమనార్హం.
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వెనుక అంతర్యం ఏమిటి..?
- ముడుపుల..లేక..బెదిరింపుల..?



తక్కువ కిరాయిలకు ఇస్తే బాగుంటుంది



పార్కింగ్ గా మారిన మున్సిపల్ మడిగెల స్థలం



ఖాళీగా ఉన్న మున్సిపల్ మడిగెల స్థలం



కిరాయిలకు ఇవ్వకుండా ఉన్న మున్సిపల్ మడిగెలు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 09** ఉమ్మడి నల్లగొండ జిల్లాలలో మొట్టమొదటి మున్సిపాలిటీ భువనగిరి మున్సిపాలిటీ ఇట్టి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మడిగేలను అధికార పార్టీ నాయకుల కౌన్సిలర్ల కనుసైగలలో నడుస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గత పది ఐదు సంవత్సరాలుగా పాత మున్సిపాలిటీ కార్యాలయం మడిగెలు మరియు పాత బస్టాండ్ కూరగాయల షాపుల మడిగెలు కిరాయిలకు నోచుకోకుండా అలాగే ఉండడం మరికొన్ని ఇంటికి తక్కువ కిరాయి తీసుకోవడం , అందులో కొందరు నాయకులు ఎక్కువ కిరాయిలు వసూలు చేసి మున్సిపాలిటీ కార్యాలయానికి తక్కువ కిరాయిలు చెల్లిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అయితే పాత బస్టాండు తపాలా కార్యాలయం పక్కన రెండు మున్సిపాలిటీ మడిగెలు కిరాయిలకు తీసుకొని వాటి విస్తీర్ణాన్ని ఎవరూ చూడకుండా లోలోపల మరమ్మతులు చేసి కిరాయిలు చెల్లించలేక పోవడం , అలాగే హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై రామస్వామి యాదవ్ హోటల్ ప్రక్కన రెండు మడిగెలను డిస్మెంటల్ చేసి వాటిని పునర్నిర్మాణం చేయకుండా హోటల్ యజమాన్యం కార్ పార్కింగ్ కు వాడుకుంటున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే పట్టణ పోలీస్ స్టేషన్ పక్కన మాధవ రెడ్డి కాంప్లెక్స్ మున్సిపల్ మడిగెలను కొందరు నాయకులు ఇష్ట రాజ్యాంగ వాటిని వాడుకుంటూ కిరాయిలు చెల్లించలేకపోవడం , వాటిలో కొందరు ఎక్కువ రెంట్ తీసుకొని తక్కువ రెంట్లు చెల్లిస్తున్నారని ఆ షాపుల్లో ఉండే కిరాయిదారులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇలా పురపాలక సంఘం నిధులకు భారీ స్థాయిలో గండి కొడుతున్నారు. పురపాలక సంఘం పరిధిలో ఉన్న మడిగెలను తక్కువ కిరాయిలకు చిరు వ్యాపారులు చేసుకునే వారికి ఇస్తే ఎంతో కొంత మున్సిపాలిటీ కార్యాలయానికి నిధులు చేకూరుతాయని ప్రజా ప్రతినిధులు అంటున్నారు. అట్టి నిధులను భువనగిరి పురపాలక సంఘం అభివృద్ధికి పనులు చేస్తే భువనగిరి మున్సిపాలిటీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఉత్తమ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దు కోవచ్చునన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మున్సిపాలిటీ కమిషనర్ మున్సిపాలిటీ చైర్మన్ ఇట్టి మున్సిపాలిటీ మడిగెలను పర్యవేక్షించి మధ్యతరగతి వ్యక్తులు వ్యాపారం చేసుకునే విధంగా తక్కువ కిరాయిలు, కేటాయించి కిరాయిలకు ఇవ్వాలని అంటున్నారు. అలాగే గతంలో మడిగెలను డిస్మెంటల్ చేసిన స్థానంలో పునర్నిర్మాణం చేయాలని కోరుతున్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారం చేసుకునే వారికి ఉపాధి కలుగుతుంది. అలాగే మున్సిపాలిటీ పరిధిలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై తోపుడు బండ్లపై మరియు రోడ్లపై చిరు వ్యాపారం చేసుకునే వారికి అధికారుల కేటాయించిన రూపాయల కంటే అధికంగా వసూలు చేయకూడ దన్నారు. మున్సిపల్ అధికారులు నాయకుల కౌన్సిలర్ల కనుసైగలలో ఉన్న మడిగెల పై ప్రత్యేక దృష్టి సాధించాలని , వాటిలలో కిరాయికి ఉంటున్న వారిని ఎంత కిరాయి చెల్లిస్తున్నారని అడిగిమరీ వారికి న్యాయం చేకూరే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు అధిక కిరాయిలు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అట్టి వారిపై మున్సిపాలిటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకో బోతున్నారో వేచి చూద్దాం.

# బిఆర్ఎస్ పార్టీలో వికలాంగుల విభాగం ఏర్పాటు చేయాలి

● పార్టీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం వినతి








**చిలుకూరు మే 09(ప్రజావాణి):** చిలుకూరు మండలం రామాపురం గ్రామినికి చెందిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బిఆర్ఎస్ పార్టీలో వికలాంగుల విభాగం ఏర్పాటు చేయాలని పార్టీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కి విజ్ఞప్తి చేశారు. శనివారం మోతే మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ నివాసానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తొలిత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించి బిఆర్ఎస్ పార్టీలో వికలాంగుల విభాగం ఏర్పాటు అంశాన్ని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దృష్టికి తీసుకువెళ్లాలని సంఘం నేతలతో కలిసి వినతి పత్రం అందజేసిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ .కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది వికలాంగులు అనేక సామాజిక, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటు, దుర్భర జీవితాలు గడుపుతున్నారని వికలాంగుల సమస్యల గళాన్ని వినిపించడానికి రాష్ట్రంలో ఉన్న ఏ సకలాంగుల రాజకీయ నాయకుడు ముందుకు రావడం లేదని అందుకే అన్ని రాజకీయ పార్టీలు వికలాంగుల విభాగాలు ఏర్పాటు చేసి వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి డిమాండ్ చేస్తుందని ఈ క్రమంలోనే బిఆర్ఎస్ పార్టీలో వికలాంగులకు ప్రత్యేక విభాగం ఏర్పాటు ద్వారా,స్వతంత్ర భారత వనిలో 79 ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులకు రాజకీయ అవకాశాలు దక్కడంతోపాటు పార్టీ బలోపేతంలోనూ పార్టీ నిర్ణయాల్లోనూ వికలాంగులకు సరైన ప్రాధాన్యత లభిస్తుందని. ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ త్వరలో చేపట్టబోయే నూతన కార్యవర్గాల్లో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పార్టీ వికలాంగుల విభాగాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడించారు ఈ కార్యక్రమంలో సంఘం మోతే మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ ,సంఘం జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్ స్వేరోస్ మండల నాయకుడు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# చిలాపూర్ చెరువు కట్ట విస్తరణకు రైతుల విజ్ఞప్తి

● నీటిపారుదల శాఖ డీఈకి వినతిపత్రం అందజేసిన ● యువజన కాంగ్రెస్ నాయకులు శరత్ కుమార్



**బెజ్జంకి, మే 9 (ప్రజావాణి):**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని రైతు వేదికలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో చిలాపూర్ గ్రామ చెరువు కట్ట సమస్యలను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శానగొండ శరత్ కుమార్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.చెరువు కట్టపై సర్కారు తుమ్మ చెట్లు విస్తరించడంతో పాటు కట్ట వెడల్పు తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు చెరువు కట్టనే ప్రధాన రహదారిగా ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెరువు కట్టపై పెరిగిన తుమ్మ చెట్లను తొలగించి, కట్టను విస్తరించాలని కోరుతూ నీటిపారుదల శాఖ డీఈకి వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు.

# పక్క గ్రామాల పెత్తనాన్ని సహించం.. తొగర్‌పల్లి హక్కుల కోసం పోరాటం చేస్తాం

- గ్రామ యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోతే పదవులకు రాజీనామా చేస్తాం, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్.






**కొండాపూర్ మే 09 (ప్రజావాణి):**మండల పరిధిలోని తొగర్‌పల్లి గ్రామ అభివృద్ధిని అడ్డుకునేందుకు కొంతమంది స్వార్థ రాజకీయాలతో కుట్రలు చేస్తున్నారని, అలాంటి చర్యలను ఏమాత్రం సహించబోమని కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ హెచ్చరించారు.శనివారం తొగర్‌పల్లి గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని 418 సర్వే నెంబర్‌లో ఉన్న 44 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీ ఐఐసీ ద్వారా ప్రైవేట్ పరిశ్రమకు కేటాయించారని తెలిపారు. గత పాలకవర్గం పల్లె ప్రకృతి వనం, డంప్ యార్డ్ కోసం 7 ఎకరాలు, అలాగే బీరప్ప దేవాలయం, ఈద్గా, చర్చిల నిర్మాణం కోసం మరో 3 ఎకరాలను కేటాయించినట్లు పేర్కొన్నారు.గ్రామపంచాయతీ తీర్మానాలు, ప్రొసీడింగ్స్ కాపీలు అందించకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రస్తుత పాలకవర్గం పరిశ్రమకు సంబంధించిన అంశాలపై గ్రామం పెట్టిన డిమాండ్లను పరిష్కరిస్తామని, దేవాలయాలకు దారి కల్పిస్తామని, గ్రామ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.అదేవిధంగా గత పాలకవర్గం 418 సర్వే నెంబర్‌లోని 2 ఎకరాల భూమిని కొండాపూర్ సొసైటీ భవనానికి ఎందుకు కేటాయించారో గ్రామ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమకు సంబంధించిన భూ కేటాయింపు మంజూరు పత్రాలు, అనుమతి పత్రాలను 15 రోజుల్లో గ్రామపంచాయతీకి అందజేస్తామని పరిశ్రమ యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు.తొగర్‌పల్లి గ్రామ పరిధిలో ఏర్పడుతున్న పరిశ్రమలో స్థానిక గ్రామస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పక్క గ్రామాల పెత్తనం సాగనీయబోమని స్పష్టం చేశారు. గ్రామ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే, గ్రామ డిమాండ్లు నెరవేర్చకపోతే తమ పదవులకు రాజీనామా చేయడానికి కూడా సిద్ధమని ప్రశాంత్ గౌడ్ ప్రకటించారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ వినయ్, నాయకులు శంకర్, సామెల్, సందీప్, ఆనంద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్





**బెజ్జంకి,మే 9(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లాబెజ్జంకి మండల కేంద్రంలో జడల కవిత -- సంపత్ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి, గృహ యజమానులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా పనిచేస్తోందనీ, పేద,బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు శాశ్వత గృహ వసతి కల్పించడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ కమిటీ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, వార్డు సభ్యులు బొనగం రమేష్, ఎలిగే సతీష్, బైర సంతోష్, పర్మ నారాయణ రెడ్డి, ఐలేని మహేందర్ రెడ్డి, పొట్లపెల్లి ప్రభాకర్, గుబిరే చంద్రం, సంగెం మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట జాన్ డీర్ షోరూమ్‌లో వినియోగదారులపై దురుసు ప్రవర్తన ఆరోపణలు

- సేల్స్ మేనేజర్ మహేందర్ తీరుపై ద బాధితుల ఆగ్రహం.
- అడ్వాన్స్‌లు తీసుకుని సమయానికి ట్రాక్టర్లు, వరికోత మిషన్లు డెలివరీ చెయ్యకుండా నిర్లక్ష్యం
- ఫైనాన్స్ విషయంలో బలవంతాలు, అధిక వడ్డీ వసూళ్లపై ఆరోపణలు.




**రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజావాణి :**ఎల్లారెడ్డిపేటలోని జాన్ డీర్ షోరూమ్‌లో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. షోరూమ్ సేల్స్ మేనేజర్ మహేందర్ తో వినియోగదారులతో దురుసుగా ప్రవర్తిస్తూ, డబ్బులు తీసుకున్న తర్వాత కూడా సమయానికి ట్రాక్టర్లు, వరికోత మిషన్లు డెలివరీ చేయకుండా వేధింపులకు గురి చేస్తున్నారని పలువురు బాధితులు వాపోతున్నారు.బాధితుల వివరాల ప్రకారం, ట్రాక్టర్‌లు, వరికోత మిషన్ల కోసం ముందుగానే అడ్వాన్స్ బుకింగ్‌లు తీసుకుని, డబ్బులు పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా వాహనాల డెలివరీ ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా, ఎవరు అదనంగా డబ్బులు ఇస్తే వారికి ముందుగా వాహనాలు అందిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.¬ ఫైనాన్స్ విషయంలో కూడా వినియోగదారులపై ఒత్తిడి తెస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. షోరూమ్‌కు సంబంధించిన ఫైనాన్స్ కంపెనీలోనే లోన్ తీసుకోవాలని బలవంతం చేస్తూ, అధిక వడ్డీ రేట్లు విధిస్తున్నారని తెలిపారు.ఇక వరికోత మిషన్ కొనుగోలు చేసిన ఓ రైతు తనకు ఎదురైన సమస్యను వివరించారు. గత సంవత్సరం కొనుగోలు చేసిన మిషన్‌లో రెండు నెలలు గడవక ముందే బ్యాటరీ ఫెయిల్ అయిందని తెలిపారు. సమస్యను షోరూమ్ సిబ్బందికి చెప్పగా కొత్త బ్యాటరీ ఇస్తామని చెప్పి, పాత బ్యాటరీనే రీచార్జ్ చేసి తిరిగి ఇచ్చారని ఆరోపించారు. వారం రోజుల్లో మళ్లీ బ్యాటరీ పనిచేయకపోవడంతో కొత్తది ఇవ్వాలని పలుమార్లు కోరినా, వరికోతల సీజన్ ప్రారంభమైన ప్పటికీ స్పందించలేదని తెలిపారు.అదే సమయంలో, "బండి కొనుగోలు సమయంలో ఐదేళ్ల వరకు అన్ని సమస్యలు మేమే చూసుకుంటాం" అని చెప్పిన షోరూమ్ సిబ్బంది, ఇప్పుడు "బ్యాటరీ మా పరిధిలోకి రాదు" అంటూ బాధ్యత తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఎక్సయిడ్ బ్యాటరీ ప్రతినిధులను అడిగితే ఒక విధంగా, షోరూమ్ సిబ్బందిని అడిగితే మరో విధంగా సమాధానాలు వస్తున్నాయని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇంకా, ఎస్సీ, ఎస్టీ రైతుల పేర్లపై వాహనాలు ఇప్పించి ప్రభుత్వ సబ్సిడీలను దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సబ్సిడీ రూపంలో వచ్చే మొత్తాన్ని భాగాలుగా పంచుకుంటున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బహుజన సమాజ్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం

- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్
- అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జులు డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు





**జమ్మికుంట మే 9 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలో ని ప్రభుఆర్ట్స్ గ్యాలరీ లో బహుజన్ సమాజ్ పార్టీ సమావేశం బీఎస్పీ ఆదిలాబాద్ జోన్ 1సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్. బహుజన సమాజ్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులచే సమీక్షా సమావేశం జమ్మికుంట ప్రభు ఆర్ట్స్ గ్యాలరీ నందు శనివారం హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డసమ్మయాలు హాజరై రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) గ్రామ గ్రామాన గడపగడపకు తీసుకువెళ్లే విధంగాఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రకుల పేదలందర్నీ ఏకం చేస్తూ గెలిపి లక్ష్యంగా అసెంబ్లీ కమిటీలతో పాటు సెక్టార్ కమిటీలు బూట్ కమిటీల నిర్మాణాలు బలోపేతం చేయాలని సూచించారుఈనెల 14న కరీంనగర్ లో జరిగే ఆదిలాబాద్ జోన్ 1 పరిధిలో జరిగే సమీక్ష సమావేశాన్ని విజయ వంతం చేయాలని జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ కోరారుఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర రథసార ఇబ్రహీం శేఖర్ నేషనల్ చీఫ్ సెక్టార్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అతార్ సింగ్ రావ్ మరో కోఆర్డినేటర్ సురేష్ ఆర్యరాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్, అదిలాబాద్ జోన్ -1 చీఫ్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం లు పాల్గొననున్నట్లు వారు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జూపాక గ్రామ ఉపసర్పంచ్ గిన్నారపు మహేందర్ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) వేల్పుల మల్లేశం ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య సీనియర్ నాయకులు ఈదునూరి రమేష్ హుజురాబాద్ అసెంబ్లీ కమిటీ నాయకులు గరిగే చంద్రయ్య మారముల్లా సదయ్య రాచపల్లి రమేష్.సీనియర్ నాయకులు మామిండ్ల మల్లయ్య బీఎస్పీ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు ఉల్లెందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు లోలోపల ఒప్పందం కుదుర్చుకొని పైకి వ్యక్తిగత విమర్శలు

- దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ బీజేపీ పార్టీలు
- కరీంనగర్ బంద్ పిలుపు దేనికి సంకేతం
- కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ లో మొఖం లేక కరీంనగర్ వెళ్ళాడు,తన రాజకీయం కోసం ఎవరినైనా బలి చేస్తాడు
- కెటిఆర్ ఫ్రస్టేషన్ లో ఉన్నాడుఅధికార దాహం కోసం ముఖ్యమంత్రిపై విమర్శలు
- బీజేపీ బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో మండిపడిన హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్






**జమ్మికుంట మే 9 (ప్రజావాణి):**బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు లోలోపల ఒప్పందం కుదుర్చుకొని పైకి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నట్టు నటించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ విమర్శించారు.శనివారం నాడు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ బంద్ కు బిఆర్ఎస్ నాయకులు పిలునివ్వడం దేనికి సంకేతమని,ప్రజల కష్టాలు తీర్చడానికి ఈ బంద్ ఆ లేక వ్యక్తిగత బలప్రదర్శన చూపెట్టడానికి,చిల్లర రాజకీయం చేయడానికి ఈ బంద్ చేస్తున్నారో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తెలపాలని డిమాండ్ చేశారు.రాజకీయాల్లో సహేతుక విమర్శలు ఉండాలి కానీ వ్యక్తిగత విషయాలు,విమర్శలు చేయడం మంచిది కాదని,మొదటినుండి చెప్తున్నట్లు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు రెండూ దొందు దొందే అని పైకి కొట్లాడినట్టు నటించినా లోపలికి ఒక్కటే అని అన్నారు.పీఎంజె షాపు లో బాధితులకు న్యాయం చేస్తామని,అలాగే నిందితులను అతి త్వరలో పట్టుకుంటామని పోలీసులు విచారణగా చేపట్టి,తమ విధి నిర్వహణ వారు చేస్తున్నారని,స్వయంగా ముఖ్యమంత్రే,హోంశాఖ మంత్రిగా ఉండడం ఈ కేసులో నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.పోలీసుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా మాట్లాడడం మంచిది కాదని,దొంగతనాన్ని కూడా రాజకీయం కోసం వాడుకోవడం ఎంత వరకు సబబు అని మండిపడ్డారు.సోషల్ మీడియాలో రీల్స్ మీద ఉన్న ధ్యాస ప్రజల సమస్యల మీద కౌశిక్ రెడ్డికి లేదని,వావిలాల సమీపంలో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను పరామర్శించే సమయంలో లేదా అని మండిపడ్డారు కరీంనగర్ జిల్లా ప్రశాంతంగా ఉందిఎలాంటి ఆందోళన లేదుబాధ్యతాయుత పదవిలో ఉన్న కేంద్ర హోం మంత్రి సహాయ మంత్రి బండి సంజయ్,హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి తప్ప,కరీంనగర్ జిల్లాలో ఏదో జరుగుతుంది అన్నట్టు సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేయడం సబబుకాదని,అలాంటిది ఏం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్లలో నేర నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు.కౌశిక్ రెడ్డికి పోలీసు వాహనాలను ముందు వెనకాల ఉంచుకోవాలనే సోకు ఉందని అందుకే ఇలా హైలెట్ కావాలని లేనివి ఉన్నట్టుగా కల్పిస్తున్నాడని అన్నారు.హుజురాబాద్ లో మొఖం లేక కరీంనగర్ వెళ్ళి అక్కడ చిల్లర రాజకీయ వేషాలు వేస్తున్నాడని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే అంటే ఛీ ఛీ అనే స్థాయికి తీసుకొచ్చాడనీ,ఎమ్మెల్యేగా అయి ప్రజలను పీడించడం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని మండిపడ్డారు కేటీఆర్ కు అధికార దాహం పెరిగిందివరంగల్ లో జరిగిన బీఆర్ఎస్ రైతుల సమావేశంలో కాంగ్రెస్ పై విమర్శలు చూస్తుంటే కేటీఆర్ లో అధికార దాహం స్పష్టంగా కనిపిస్తుందని,ఎంత ఫ్రస్టేషన్ ఉందో అర్థంఅవుతుందని,బహుశా కౌశిక్ రెడ్డి గాలి కేటీఆర్ కు కూడా సోకినట్టుందని అందుకే ఇలా పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడని అన్నారు.కేటీఆర్ మాట్లాడిన మాటలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన బేషరతుగా ఖండిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోపే రుణమాఫీ చేశామని పదేళ్లలో వారు చేయలేని రుణమాఫీ ఒకే సంవత్సరంలో 22,000/- వేల కోట్ల చేశామని,బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వరి వేస్తే ఉరి అని ఆనాడు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నవడ్లు పండిస్తే క్వింటాకి 500 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకున్నామని,సన్నబియ్యం ఇస్తున్నామని,రైతు భరోసా ద్వారా రైతులను ఆదుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసినిడైరెక్టర్లు,ఉప అధ్యక్షులుజిల్లా అధికార ప్రతినిదులుమండలపట్టణఅధ్యక్షులుమహిళ అధ్యకురాల్లుకాంగ్రెస్ ప్రజా ప్రతినిధులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అసెంబ్లీ టైగర్ ఓంకార్ శతజయంతి సభ పోస్టర్లు విడుదల



**నల్లబెల్లి, మే 9 ప్రజావాణి :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, అసెంబ్లీ టైగర్, ఎం సి పి ఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి ముగింపు సభ పోస్టర్లను నల్లబెల్లి మండల కేంద్రంలో ఎం సి పి ఐ (యు) మండల కమిటీ విడుదల చేసింది. మే 12న నర్సంపేట సిటిజన్ క్లబ్ ఆవరణలో సాయంత్రం 4 గంటలకు జరిగే సభను రైతులు, కార్మికులు, కూలీలు, యువజన, మహిళా వర్గాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.మండల కార్యదర్శి దామ సాంబయ్య, సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు మాట్లాడుతూ… "ఓంకార్ వరుసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజల హక్కుల కోసం గర్జించిన నాయకుడు. ఆయన ఆశయాల సాధన కోసం శతజయంతి సభను భారీగా విజయవంతం చేయాలి" అన్నారు.కార్యక్రమంలో మార్తా సుధ, కనకం కోర్నల్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లోనిపల్లిలో ఘనంగా కంఠ మహేశ్వరుని విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు

**నల్లబెల్లి, మే 9 ప్రజావాణి:** నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి (అర్షనపల్లి)లో శ్రీ కంఠ మహేశ్వరుని ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.శనివారం శ్రీ కంఠ మహేశ్వరా స్వామి, సూరమాంబ దేవి, రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ, పోతారాజు విగ్రహాల ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాలకు గౌడ జన హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోకుదెబ్బ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ ప్రత్యేకంగా హాజరయ్యారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తుల సందడి అలరించింది.ఉదయం 6 గంటలకు ఆలయాన్ని మామిడి తోరణాలతో అలంకరించగా, 9 గంటలకు గౌడ సభ్యులకు మాలధారణ కార్యక్రమం జరిగింది.విగ్రహాదాతలు తిప్పని యశోద, సాయిలు గౌడ్ దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుటుంబసభ్యులు తిప్పని విజయ-- సాంబయ్య గౌడ్, తిప్పని లక్ష్మి--రవీందర్ గౌడ్, తిప్పని రజిత--మహేందర్ గౌడ్, తిప్పని సృజన--లింగమూర్తి గౌడ్ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేశారు.గౌడ సంఘం పెద్దమనుషులు తిప్పని సాంబయ్య గౌడ్, మేడిపల్లి ప్రసాద్ గౌడ్, కోటగిరి దేవేందర్ గౌడ్, గాజర్ల రాజు గౌడ్, కోటగిరి రమేష్, బోడిగే రాజు గౌడ్ తదితరులు పాల్గొని ఉత్సవాలకు విశేష శోభ తీసుకువచ్చారు.



# జిల్లాలో వరిధాన్య కొనుగోళ్లు ముమ్మరం...

- మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతులు చేసుకోవాలి.
- మిల్లర్లకు సూచించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 09:**రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి శనివారం రోజు సమావేశంలో మాట్లాడుతూ వరిధాన్య కొనుగోళ్లు ముమ్మరం అవుతున్న సందర్భంగా , మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతులు చేసుకోవాలని , సరిపడా హమాలీలను పెంచు కోవాలని , వెంటనే షిఫ్ట్ ల వారిగా దిగుమతులు వెంటనే జరిగేలా చూడాలని , మిల్లర్లు తమ అంగీకారం పూర్తి చేయగలరని రైస్ మిల్లర్లకు ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది బియ్యం మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి అయ్యే విధంగా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లకు పిపిసి సెంటర్ లో అదనంగా లారీలు పెట్టమని ఆదేశాలు ఇవ్వడమైనది. ఈ సమావేశం లో డి సి ఎస్ ఓ , డి ఎం సి ఎస్ , ఆర్ టి ఓ , డి టి సి ఎస్ లు పాల్గొన్నారు.

# టెన్త్ లో టాపర్ విద్యార్థికి జిల్లా కేంద్రంలో ఘన సత్కారం జరిగింది..

- అభినందించిన ఎమ్మెల్యే గుండు శంకరరావు
- 591టాపర్ విద్యార్థికి జిల్లా కేంద్రంలో సత్కారం చేశారు.
- శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియం లో సత్కారము చేశారు





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ కాశీబుగ్గ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థిని కీర్తిపద్ద ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల తరఫున పలాస డివిజన్ లెవల్ లో 591 మార్కులతో టాపర్గా నిలవడంతో శనివారం శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సత్కారం చేశారు . సిక్కోలు సైనింగ్ స్టార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గుండు శంకర్ హాజరై విద్యార్థికి మెమొంటోను అందజేశారు .కార్యక్రమంలో డీఈఓ రవికుమార్, వైద్యులు దానేటి శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇదేవిధంగా శ్రీకాకుళం వసుదైక కుటుంబం ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో కూడా పలాస డివిజన్లో టాపర్గా నిలిచిన కీర్తి పనులను సత్కారం చేపట్టారు కార్యక్రమంలో రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎండి సలీం పాషాకి అత్యవసర వైద్య ఆర్థిక సహాయం చేయగలరు

- కాంగ్రెస్ కార్యకర్త సలీం పాషా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమ స్థితిలో చికిత్స పొందుతున్నాడు
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. పీసీసీ అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్.మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్
- తోటి కాంగ్రెస్ కార్యకర్తలు తోచిన సహాయం చేయాలని చేతిలెత్తి ఆవేదనతో వేడుకుంటుంది కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పూదరి రేణుక శివ కుమార్

**జమ్మికుంట మే 9 (ప్రజావాణి):**జమ్మికుంటకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త సలీం పాషా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమ స్థితిలో చికిత్స పొందుతున్నారు రైతులు మారరు ప్రాణాలు బలి తీసుకుంటారు అధికారులకే తెలియవలసి ఉంటుంది అంటున్నారు వాహనదారులు ప్రజలు వీణవంక మండలం జగ్గయ్యపల్లి వల్భాపూర్ మధ్యలో మృతి చెందిన సంఘటన రోడ్డుపై పూసిన ధాన్యం ఇద్దరూ మృతి చెందిన విషయం మరవక ముందే మరో సంఘటన రోడ్డుపై పూసిన ధాన్యంతో సంఘటన ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కుట్టుమిట్టలాడుతున్న 20



సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని పట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తకు తోటి కార్యకర్తగా బాగా తట్టుకోలేక వేడుకుంటుంది ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి. పీసీసీ అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్.మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎండి సలీం పాషా అత్యవసర వైద్య ఆర్థిక సహాయం అందించవలెనని రెండు చేతు లెత్తి వేడుకుంటుంది కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం, ధర్మారం 1వ వార్డు, చెందిన కాంగ్రెస్ పార్టీ నిబద్ధత కలిగిన కార్యకర్త ఎండి సలీం పాషా 04-05-2026..రోజు ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యంగా తలకు తీవ్రమైన గాయం కావడంతో ప్రస్తుతం ఆయన హనుమకొండ అమృత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వైద్యుల సమాచారం ప్రకారం ఆయన ప్రస్తుతం కోమా స్థితిలో ఉండి ప్రాణాపాయ పరిస్థితిలో చికిత్స పొందుతున్నారు సలీం పాషా గత 20 సంవత్సరాలుగా పేదింటి కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో కష్టపడి పనిచేసిన నిస్వార్థ కార్యకర్త. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుండి ఎన్నో సేవలు అందించిన ఆయన ఈరోజు ప్రాణాలతో పోరాడుతున్న ఈ క్లిష్ట సమయంలో ఆయన ఇద్దరు పిల్లలు కుటుంబం తీవ్ర ఆర్థిక.ఇబ్బందులు. ఎదుర్కొంటున్నారు. అందువల్ల మానవతా దృక్పథంతో స్పందించి, ఆయనకు అత్యవసర వైద్య సహాయం మరియు ఆర్థిక సహాయం అందించి, ఆ కుటుంబానికి అండగా నిలవవలసిందిగా మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము. ఒక నిబద్ధత కలిగిన కార్యకర్త ప్రాణాలను కాపాడటం మనందరి.బాధ్యతగా.భావిస్తున్నాము.కాబట్టి ప్రభుత్వం పార్టీ తరఫున తక్షణ సహాయం అందించివారి కుటుంబానికి. ధైర్యంఇవ్వవలసినదిగా తోటి కాంగ్రెస్ కార్యకర్తలు తోచిన సహాయం చేయాలని చేతిలెత్తి ఆవేదనతో వేడుకుంటుంది కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పూదరి రేణుక శివ

# ప్రమాదపు అంచున విద్యుత్ స్తంభం: భయం గుప్పిట్లో స్థానికులు



**చెన్నారావుపేట మే 09 (ప్రజావాణి)** మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్ సమీపంలో ఓ విద్యుత్ స్తంభం ఎప్పుడు పడిపోతుందోనని స్థానికులు వణికిపోతున్నారు. దారి పక్కన ఉన్న రైస్ మిల్లు వద్ద, కాసుల వీరాచారి ఇంటి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఒక వైపునకు వంగిపోయింది. ఏ క్షణంలోనైనా ఇది పక్కనే ఉన్న ఇళ్లపై పడే అవకాశం ఉండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ స్తంభంపై ఎగువ భాగంలో 11 కెవి (హైటెన్షన్) విద్యుత్ లైన్, దిగువ భాగంలో గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ లైన్ సరఫరా అవుతున్నాయి. స్తంభం వంగి ఉండటం వల్ల వైర్లు కూడా వేలాడుతూ ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నాయి. వర్షాకాలం సమీపిస్తుండటంతో, గాలివాన వస్తే పరిస్థితి ఏమిటని స్థానికులు భయపడుతున్నారు. పట్టించుకోని అధికారులు ఈ ప్రమాదకర స్తంభం గురించి స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, ఏదైనా అపశృతి జరగకముందే స్పందించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని లేదా వంగిన స్తంభాన్ని సరిచేయాలని జిల్లా ఉన్నతాధికారులను స్థానికులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సహకారం...

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం.
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 09:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ప్రగతి నగర్ లో శనివారం రోజున నిర్వ హించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు ముదిగొండ మమత , గుంజ మానస ఇరు దంపతులకు పట్టుబట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలియజేస్తూ , అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు



పడుతున్నాయని , ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి , సంక్షేమ కార్య క్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియ జేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి తమ సొంతింటి కలను నిజం చేసినందుకు లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డికి , ముఖ్య మంత్రికి , రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ , కౌన్సిలర్లు , స్థానిక ప్రజా ప్రతి నిధులు , నాయకులు లబ్ధిదారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో వాహనాల జోరు.



**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంతిని మండలం గుంజపడుగు గ్రామ ప్రధాన రహదారిలో లారీలు అధిక లోడుతో అతి వేగంగా నడుస్తున్నాయని పౌర సమాచార సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఎలుక సదానందం అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో వాహనాల వేగం కారణంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని అది వేగంతో వాహనాలు నడపడం వలన ప్రాణాలు కోల్పోతున్నారు మరికొందరు తీవ్ర గాయాలుతో ఆస్పత్రి పా లు అవుతున్నారు వాహనాలకు వేగ నియంత్రణ లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి ఒక నిర్లక్ష్యం వల్ల అనేక మంది జీవితాలు గాల్లో కలిసిపోతున్నాయి కాబట్టి వాహనాలను రోడ్డుపైన అతి వేగంగా నడవకుండా జాగ్రత్త తీసుకోవాలని అధికారులను కోరుతున్నాడుం

# పలాస ఉద్దానములో నకిలీ నాటు సారా అమ్మకాలు ?

- వేరే ప్రాంతాల నుంచి నాటు సారా ఇక్కడకు దిగుమతి జరుగుతుంది.
- లాభాలు కోసం నాటు లో మెడికల్ స్పిరిట్ మందును కల్తీ చేస్తున్నారు ..
- అనారోగాలు పాలవుతున్న స్పిరిట్ మద్యము తాగే మందు బాబులు ?




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ప్రశాంత ఉద్దానము లో మద్య అమ్మకాలు జరగ కుండ ఉండేందుకు కోసం చట్టాలు అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటామనని చెప్పిన ఆచరణలో అమలు చేయడం లేదు. నిజానికి ఎన్నడు ఇక్కడ పాలకులు మద్యము అమ్మకాలు పై ఎన్నడు లేని విధంగా మద్యము కోసము ఇచ్చిన హామీ మేరకు




వంద రూపాయలకు క్వాటర్ మందు ఇస్తామని హామీ ఇచ్చారు .కొద్ది రోజుల కే వంద కు అమ్మారు.. అంతే వంద రూపాయలకు క్వాటర్ మందు బాటిల్ ఆపేశారు. పేదలకు అవసరమైన వంద రూపాయలకు క్వాటర్ మందు బాటిల్ ను ఆపేశారు. ప్రస్తుతం ధరలు పెరిగాయని దీంతో మద్యము ప్రియులు నాటుసారకు అలవాటు పడ్డారు.దీంతో నాటు సారా ఇక్కడకు దిగుమతి




చేసుకోవడం జరుగుతుంది.మందులు షాపుల్లో అమ్మకాలు జరగాల్సిన స్పిరిట్ ను నాటు సారా కల్తీ చేస్తున్నారు. పలాస, మందస తదితర ప్రాంతాల్లోనీ నాటు సారా ఇక్కడకు దిగుమతి చేసుకుని అమ్మకాలు చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు జోక్యం చేసుకొని నాటు సారా లో స్పిరిట్ మందు అమ్మకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు

# కోనాపురంలో ఘనంగా వినోద్ - నిఖిత వివాహం

- వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ జక్క అశోక్ యాదవ్



**చెన్నారావుపేట మే 09 (ప్రజావాణి)** మండలంలోని కోనాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన కల్లేపు వినోద్ – నిఖిత వివాహ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులను ఆయన పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన జంట నిండు నూరేళ్లూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం వివాహానికి విచ్చేసిన పలువురు నాయకులు, కార్యకర్తలతో ఆయన కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో కోనాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరు కారుస్తున్నది

- వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రాజు

**చిలుకూరు మే09(ప్రజావాణి):** చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని విజిరం పథకం పేరుతో పేరు మార్చి ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరు కారుస్తున్నది మండుటెండలో పనిచేస్తున్న కూలీలకు సరైన మౌలిక వసతులు కల్పించడం లేదని, ప్రతి ఒక్క కూలికి వంద రోజులు పని కల్పించాలి అయినా కానీ కొద్దిరోజులు మాత్రమే పనులు కల్పిస్తున్నారు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గిస్తుంది దానివలన ఈ పథకం



మొక్కుబడిగా కొనసాగుతుంది ఇప్పుడు పెరిగిన రేట్ల ప్రకారం ఉపాధి హామీ కూలి రేటు 700 రూపాయలు ఇవ్వాలని, ప్రతి జాబ్ కార్డు లబ్ధిదారునికి 150 రోజులు పనులు కల్పించాలని ,ప్రతి వ్యవసాయ కార్మికునికి 57 సంవత్సరాలు నిండిన వారికి ఐదు 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ,రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న వృద్ధాప్య, వితంతు ,వికలాంగుల పెన్షన్లు కొత్తవి మంజూరు కావడం లేదని, ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఉన్నారు వాటి మోక్షం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులైన పేదలకు మంజూరు చేయాలని కాంగ్రెస్ గవర్నమెంట్ ఎలక్షన్ ముందు ప్రజలకు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కూలీలు నెమ్మది చిన్న వెంకటి,పంగ వెంకటమ్మ ,చింత్రాల ఎల్లమ్మ ,రెమిడీల వెంకటరమణ ,నెమ్మది వీరయ్య, నెమ్మది మైసమ్మ మొదలగు కూలీలు పాల్గొన్నారు.

# బొడ్రాయి స్థిర ప్రతిష్ట లో పాల్గొన్న శ్రీధర్ బాబు



**సూరయ్య పల్లి. మన ప్రజావాణి.** మంతని మండలం సూరయ్య పల్లి గ్రామంలో నిర్వహించిన భూలక్ష్మి మహాలక్ష్మి సహిత బొడ్రాయి స్థిర ప్రతిష్ట మరియు పోచమ్మ కొలువు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారు ఆశీస్సులు తీసుకున్నారు గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ నాయకులు కార్యకర్తలు మంత్రికి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# టీవైజేఏఫ్ రాష్ట్ర సమన్వయకర్తగా చాపల సత్యం



**ప్రజావాణి, అందోలు ప్రతినిధి:**తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ( రాష్ట్ర సమన్వయకర్త ) అలాగే టీవైజేఏఫ్ సోషల్, డిజిటల్ మీడియా రాష్ట్ర ఇంచార్జిగా జోగిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ చాపల సత్యనారాయణ (సత్యం)ను నియమించడం జరిగిందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు తెలియజేశారు. దీంతో ఆ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చాపల సత్యం మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, సహకరించిన సహచర మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బాధ్యతలను సమర్థవంతంగా కొనసాగిస్తానన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందిన పిడిఎఫ్, డిజిటల్ పేపర్లతో పాటు సోషల్ మీడియా, యూట్యూబ్ పనిచేస్తున్న రిపోర్టర్లు సమాజంలో పేరుకుపోతున్న సమస్యలన్నిటిని బయటకు తీయడంలో ముందంజలో ఉన్నారన్నారు. ప్రభుత్వం వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులను గుర్తించడంలో విఫలం అవుతుందన్నారు. ఇప్పటికైనా వర్కింగ్ జర్నలిస్టులందరిని గుర్తించి అక్రిడేషన్లతో సమానంగా ఇండిపెండెంట్ కార్డులను జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బాంచన్ దొర కాళ్ళు మొక్కుతాం..!

- పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిధిలో కుంటలకు విముక్తి కల్పించరా..?
- కాంట్రాక్టర్ వ్యవస్థకు వ్యతిరేకంగా తీర్మానం
- ఈ సీజన్లో ఉచిత చేప పిల్లలు సంఘానికి ఇస్తారా..?
- చెరువు కుంటలను జాగీర్గా ఏలుతున్న వారిపై చర్యలు తీసుకుంటారా..?
- మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపుతారా..?

అంటూ ప్రశ్నిస్తున్న మత్స్యకారులు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి:**ఖమ్మం జిల్లాలో సుమారు 212 మత్స్య సొసైటీలు అధికారికా లెక్కలు ప్రకారం ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు 16 వేల మందికి పైగా మత్స్యకారులు సభ్యత్వాలు కలిగి ఉన్నట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీటిని తో పాటు కొన్ని ఎండి చేపల సొసైటీ సంఘాలు కూడా ఉన్నట్లు మత్స్యకారులు అంటున్నారు.గత 20 సంవత్సరాల క్రితం ఉన్న కొన్ని చెరువులు కుంటలు ఆక్రమణలకు గురై నామరూపాలు లేకుండా పోయినట్లు ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో సుమారు 900 చెరువులు కుంటలు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్నప్పటికీ అక్రమార్కుల ఆగడాలకు నామరూపాలు లేకుండా పోయినట్లు ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్న వేళ. ఖమ్మం జిల్లాలో మత్స్యశాఖ అధికారుల పనితీరు వలన పాలేరు రిజర్వాయర్ లాంటి సంఘాలకు నేటికీ ఎన్నికలు నిర్వహించలేకపోవడం విశేషం.ఖమ్మం జిల్లాలో పాలేరు ఖమ్మం మధిర నియోజకవర్గాల లో గడువు తీరినప్పటికీ ఎన్నికలు నిర్వహించుకోవడంతో మత్స్య పారిశ్రామిక సంఘాలు నిత్యం వివాదాలతో మత్స్యకారుల జీవితాలు తెల్లారుతున్నట్లు జిల్లా మత్స్యకారులు ఆయా సంఘాల మాజీ ప్రతినిధులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య పారిశ్రామిక సంఘంలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు సాక్షాత్తు జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు గత ఏడాది విచారణ చేసి విచారణ నివేదికలు రాష్ట్రస్థాయి అధికారులకు పంపించిన నేపథ్యంలో రికవరీ చేయాలంటూ సదరు సొసైటీ అధ్యక్షుని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ దిశగా జిల్లా అధికారులు పెద్దగా పట్టించుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రతి ఏడాది ఉచిత చేప పిల్లలు ఆయా చెరువులు రిజర్వాయర్లలో వదులుతూ మత్స్యకారుల జీవనోపాధి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటూ ఉండగా ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా ఖమ్మం జిల్లాలో చెరువులు కుంటల్లో కాంట్రాక్టర్లు రంగ ప్రవేశం చేసి మత్స్య సొసైటీలను చిన్నాభిన్నం చేసినట్లు ప్రభుత్వ అధికారులకు తెలిసినప్పటికీ పెద్దగా పట్టించుకోవటం లేదనే ఆరోపణలు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రం మొదలు తెలంగాణ రాష్ట్రం వరకు దళారి వ్యవస్థ లేకపోయినప్పటికీ ఆయా చెరువులలో కుంటల్లో దళారుల చేతుల్లో చెరువులు కుంటలు రిజర్వాయర్లు బందీగా మారడంతో ప్రతి ఏటా కోట్లాది రూపాయల మత్స్య సంపద కాంట్రాక్టర్ల జబుల్లోకి చేరుతుందని జిల్లా మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. కొందరు దళారులు కాంట్రాక్టర్లు ఉచిత చేప పిల్లలను సైతం చేపల వేట కొనసాగించి మత్స్యకారులకు కూర చేపలు మందు విందులతో మభ్యపెడుతూ మత్స్య సంపదను దోచుకొని కోట్లాది రూపాయలు దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిధిలో పెద్ద చెరువుతోపాటు మరో మూడు కుంటలు ప్రభుత్వ రికార్డులు ప్రకారం ఉన్నప్పటికీ సొసైటీలోని కొందరు దళారీ అవతారం ఎత్తి చెరువు తో పాటు మూడు కుంటలను కొన్ని సంవత్సరాల నుండి హస్త గతం చేసుకొని మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నట్లు ఈ విషయంపై గత సంవత్సరం జిల్లా కలెక్టర్కు రాష్ట్రస్థాయి అధికారులకు మత్స్యకారులు ఫిర్యాదు చేశారు ఆ నేపథ్యంలో ఎన్నో సంవత్సరాల నుండి మత్స్యకారులకు అందని ద్రాక్షగా మారిన సభ్యత్వాలను కల్పించారు. కానీ అవినీతి అక్రమాలకు పాల్పడిన అధ్యక్షుని తొలగించి చర్యలు మాత్రం తీసుకోలేదని మత్స్యకారులు బాధితులు ఆరోపిస్తున్నారు. సుమారు సంవత్సరం గడుస్తున్నప్పటికీ మాజీ అధ్యక్షుడు సభ్యత్వం తొలగించి రికవరీ చర్యలు చేపట్టకపోవడం పట్ల పలు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే సొసైటీలో సభ్యులుగా ఉంటూ పాలకవర్గంలో కీలకంగా వ్యవహరించే కొందరు కాంట్రాక్టర్లుగా మారి కొన్ని సంవత్సరాలుగా చెరువును బంధి చేసినట్లు మత్స్యకారులు సైతం ఆరోపిస్తున్నారు. పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిధిలో పందిళ్ళపల్లి బొప్పారం గాంధీ నగర్ కాలనీ అనంతసాగర్ గ్రామాలకు చెందిన మత్స్యకారులు సభ్యత్వం పొంది సంఘంలో నమోదై ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కొద్దిమంది చేతుల్లో చెరువు మరియు కుంటలు బందీగా మారిన నేపథ్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్కు మత్స్యకారులు వినతిపత్రం సమర్పించారని తెలిసింది. కాగా అందించిన వినతిపత్రం తో పాటు పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో దళారీ వ్యవస్థ రద్దు చేయాలని కోరుతూ ఉన్న సభ్యుల్లో (123) 90 మంది ఏకగ్రీవంగా తీర్మానం చేసి జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాల కులు కార్యాలయంలో అందజేసినప్పటికీ నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిసింది. దీంతో విసుగు చెందిన మత్స్య సొసైటీ అధ్యక్షుడు కార్యదర్శి ఇటీవల కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేసి జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులకు సమాచారం అందించినట్లు పందిళ్ళపల్లి సొసైటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ మత్స్యకారులను ఆదుకోవాలని జిల్లా మత్స్యకారులు మండల ప్రజలు కోరుతున్నారు.











# నర్సాపురం గ్రామంలో వివిధ వివాహ శుభాకార్యాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 09**ఈ రోజు దామరచర్ల మండలం నర్సాపురం గ్రామం లో భూక్యా మేశ్యా కూతురు, మరియు లావూరి బాలు కూతురు వివాహ వేడుకలు లో పాల్గొనీ వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ ఈ కార్యక్రమం లో కొండ లక్ష్మణ్ గౌడ్, నర్సాపురం, సర్పంచ్ హట్యా నాయకు , పాప నాయక్,ఆనంద్, మేశ్య పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై బీఆర్ఎస్ ఆగ్రహం





**చెన్నారావుపేట మే 9 (ప్రజావాణి):** మండలంలోని రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలను వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం చెన్నారావుపేట లోని గోదాములను పరిశీలించిన అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న,ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, తక్కెలపెల్లి రవీందర్ మాట్లాడుతూ..స్థానిక ఎమ్మెల్యే, అధికారుల నిర్లక్ష్యం వల్ల గోదాములు ఖాళీగా ఉన్నా ధాన్యం నిల్వ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గంటల తరబడి కాపలా కాస్తున్నా కొనుగోలు ప్రక్రియ వేగవంతం కాకపోవడం, గోనె సంచుల కొరత వేధించడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పక్షపాతిగా బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని, వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే జీఎస్సార్



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోనీ నేరేడుపల్లి,ప్రగతి సింగారం, కాట్రపల్లి, వసంతపూర్ గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు,వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని అన్నారు ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు,కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు,స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వలకు ఇబ్బంది లేకుండా చూడాలి: మార్క్ ఫెడ్ డీఎం

**చెన్నారావుపేట మే 9 ప్రజావాణి :**మండల కేంద్రంలోని సహకార సంఘం గోదామును శనివారం మార్క్ ఫెడ్ డీఎం చంద్రశేఖర్ పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు.?గోదాముల్లో నిల్వ ఉన్న యూరియా బస్తాలను వెంటనే ఖాళీ చేయించి, వాటి స్థానంలో మొక్కజొన్న బస్తాలను తరలించాలని సొసైటీ సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో కాంటా పూర్తయిన మొక్కజొన్న బస్తాలను వానకు తడవకుండా వెంటనే గోదాములకు చేర్చాలని సూచించారు.ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ... స్థానిక సహకార సంఘం గోదాముల్లో సుమారు 20,000 బస్తాలను నిల్వ చేసే అవకాశం ఉందని వెల్లడించారు. అందుబాటులో ఉన్న ప్రతి గోదామును ఖాళీ చేయించి, మొక్కజొన్న నిల్వలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేందుకు రైతులందరూ సహకరించాలని కోరారు. కాంటా పూర్తయిన మిగతా బస్తాలను సైతం వీలైనంత త్వరగా తరలించే లా ప్రణాళికలు రూపొందించామన్నారు.ఈ కార్యక్రమంలో గోదాం ఇంచార్జ్ సుమన్ రావు,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య



గోపాల్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి సర్పంచ్ కంది శ్వేత క్రిష్ణ చైతన్య రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఈర్య నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప సర్పంచ్, బండి హరీష్, మండల నాయకులు మహేందర్ రెడ్డి, మాజీ గొల్ల భామ తండా సర్పంచ్ బాలు నాయక్,మాజీ సర్పంచ్ విజయ రామ రాజు,జోరు వీరయ్య గౌడ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు





నాయకులు రైతులు సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి

- సత్యనారాణ స్వామి వ్రతములో పాల్గొని
- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







**జమ్మికుంట మే 9 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలో 24వ వార్డులో శ్రీ హనుమాన్ భక్తుల పూజలో తదుపరి చెన్నబోయిన మనోజ్ కుమార్ చరిత సత్యనారాణ స్వామి వ్రతములో పాల్గొని అనంతరం పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ఈ కార్యక్రమంలో బింగీ విశ్వేందర్ బూరుగుపల్లి రాము భాస్కర్ స్వామిపంజాల అనిల్.కౌశిక్ శివ కపిల్ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు

# కుమ్మరగూడలో గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం శంకుస్థాపన

- ఎమ్మెల్యే కాలే యాదయ్య.
- గ్రంధాల సంస్థ చైర్మన్
- గుడ్డు మార్యాపూర్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్
- కుమ్మరి గూడా సర్పంచ్ శ్రీశైలం యాదవ్

**షాబాద్//మే 9( ప్రజావాణి ) :**గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. శనివారం గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన మండలంలోని కుమ్మరి గూడ గ్రామంలో సీసీ రోడ్డు వీధిదీపాల పనులకు శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పెదవేడు గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అన్ని సౌకర్యాలు సమకూర్చాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా




చూడడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఇప్పటికీ అన్ని గ్రామాలకు రోడ్లు వేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. వేసవి కాలం కనుక తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సర్పంచ్లకు సూచించారు. మండల కేంద్రంలో మ్యాగ్నెట్ ఉన్నత



పాఠశాల ను పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ సర్పంచులు శ్రీశైలం యాదవ్, రాజ సులోచన కుమ్మరి గూడ మాజీ సర్పంచ్ చేతల రమేష్ యాదవ్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ భరత్ ఏ ఈ ఆశాజ్యోతి ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 9 (ప్రజావాణి)**దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (09.05.2026) శ్రీమతి కల్పన మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నదిఈ కార్యక్రమములో మహా గణపతిం, శివోహం, అయిగిరినందిని,లింగాష్టకం, భో...శంభో శివశంభో, శివతాండవం తదితర గీతాలకు ఫణిశ్రీ,మోహన,గీత, ాధవి,తేజశ్రీ,లీల,చైత్ర,శ్రావణి తదితరులు నృత్య ప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను జయప్రదం చేయండి

● సూర్యాపేట జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్



**శాలిగౌరారం మే 09( మన ప్రజావాణి)** మూడవసారి ప్రధానమంత్రి పదవి చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా పదవ తేదీన జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం మీడియా సమావేశంలో పదవ తేదీన పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయండి శాలిగౌరారం మండలం పార్టీ కార్యకర్తలు పార్టీ అభిమానులు హాజరుకావాలని కోరారు.12 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టి దేశాభివృద్ధికి కృషి చేసిందని రమేష్ తెలిపారు.మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశంలో మహిళా బిల్లుతో పాటు, డీలిమిటేషన్ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకొని కుట్ర చేశాయని మండిపడ్డారు.ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిలో భాగంగా తెలంగాణను అగ్రగామిగా నిలిచేందుకు పదో తేదీన 7150 కోట్లు పనులకు శంకుస్థాపన చేయనున్నారు రాబోయే రోజుల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపి వచ్చే శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని చేజిక్కించుకోబోతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సభకు పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోడరాజు, రాచకొండ సందీప్,ఏమగాని వీరేందర్, అయితగోని గణేష్, రెబ్బ ఉమేష్,ఉడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాపు బాగున్నావా...! అని ఆప్యాయంగా పలకరించిన

● మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**బెజ్జంకి, మే 9 (ప్రజావాణి) :** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ళ, తిమ్మాయిపల్లి గ్రామాలలో శనివారం పర్యటనకి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నీ తిమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ దానబోయిన సత్తవ్వ -పోచయ్య ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పంట సాగు, సాగునీటి సమస్యలు,ధాన్యం కొనుగోలు ఇబ్బందులపై ఆయన ఆరా తీశారు.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు తగిన మద్దతు అందించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మాహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎలా శేఖర్ బాబు, దేవన బోయిన నరేందర్, గ్రామ ప్రజలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా బండి మోహన్ బాబు ఎస్సై



**హుజూర్ నగర్ (ప్రజావాణి):** హుజూర్ నగర్ ఎస్.ఐ (ా.×.)బండి మోహన్ బాబు చేసిన ఈ పని నిజంగా అభినందనీయం. ప్రజా రక్షణ కోసం కేవలం శాంతిభద్రతలకే పరిమితం కాకుండా,ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలను, దారులను దగ్గరుండి పూడ్చివేయించడం ఆయనకు బాధ్యత పట్ల ఉన్న నిబద్ధతను చాటుతోంది.రహదారి భద్రత విషయంలో ఇలాంటి చొరవ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రమాదాల నివారణ ముఖ్యంగా రాత్రి సమయాల్లో బైక్ ప్రయాణికులు ఈ గోతులను గమనించక పడిపోయే ప్రమాదం తప్పుతుంది.ట్రాఫిక్ క్రమబద్ధీకరణ.. రహదారి బాగుంటే వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతాయి.ప్రజా విశ్వాసం - పోలీసు యంత్రాంగంపై ప్రజల్లో సానుకూల దృక్పథం పెరుగుతుంది.ఇలాంటి అధికారులు సమాజానికి స్ఫూర్తిదాయకం.క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, తక్షణమే పరిష్కరించడం గొప్ప విషయం.

# శాయంపేట నూతన సిఐ ని కలిసిన శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు




**ప్రజావాణి శాయంపేట :** మండలం లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కాజీపేట నుండి శాయంపేటకు బదిలీపై వచ్చిన సీఐ సుధాకర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపిన శాయంపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణ రెడ్డి కొప్పుల సర్పంచ్ మామిడి అశోక్ అప్పయ్య పల్లి సర్పంచ్ సంజీవరావు ప్రగతి సింగారం మాజీ సర్పంచ్ పోతు రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వైనాల రాజేందర్ శాయంపేట ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మారపల్లి మోహన్ శాయంపేట 12వ వార్డు సభ్యులు దైనంపెల్లి సుమన్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అరికెల దేవయ్య, యూత్ నాయకులు గండి రమేష్ తదితరులు పాల్గొని సిఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు

# పారిగాం గ్రామంలో చెట్టు తొలగింపుపై సర్పంచ్ చర్యలకు ప్రశంసలు



**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా** సిర్పూర్ (టి) మండలం పారిగాం గ్రామంలో ఈదురుగాలులతో ప్రధాన రహదారిపై భారీ చెట్టు నేలకూలిన ఘటనకు స్థానిక సర్పంచ్ సిబ్బంది వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న సర్పంచ్ సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో రహదారిపై పడిన చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, వేగంగా స్పందించిన సర్పంచ్ సిబ్బంది చర్యలతో పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది. ముఖ్యంగా ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# సీనియర్ సిటిజెన్లకు ఉచిత యోగ,ఆరోగ్య శిక్షణా తరగతులు

● యోగా తో సంపూర్ణ ఆరోగ్యం

● మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



**మందమర్రి, (మన ప్రజావాణి) మే 9:** మందమర్రి సింగరేణి గ్రౌండ్ లో సీనియర్ సిటిజన్లకు ఉచిత యోగ, ఆరోగ్య శిక్షణ తరగతులు.సీనియర్ సిటిజెన్లకు ఈనెల 11 వ తేదీ నుండి ఆగస్టు 10 వ తేదీ వరకు ఉచిత యోగ, ఆరోగ్య శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపెడి రాజలింగు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సోమవారం 11 తేదీ నుండి ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు ఉచిత యోగ ఆరోగ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, అందరూ పాల్గొనాలని తెలిపారు. ప్రతిరోజు అందరూ యోగ చేయడం ద్వారా శ్వాస, గుండె వ్యాధులు,బిపి షుగర్లు, మోకాళ్ల నొప్పులు, పెరాల్సిస్ లాంటి అన్ని రకాల ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చని ఆయన అన్నారు. మందమర్రి ప్రజలందరూ ఆరోగ్యం పై అవగాహన చైతన్యం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్లు కొంపెల్లి రమేష్,బర్ల సదానందం,రిటైర్డ్ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సంపత్, గుండెబోయిన సారయ్య, యోగా హాల్ సీనియర్ సభ్యులు గంప అనిల్, శ్రీనివాస్,సూర్య నమస్కారాల గిన్నిస్ రికార్డు మద్ది శంకర్, దొంతుల సారయ్య, గట్ల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగాడు గ్రామంలో డాక్టర్ మహిళ బిల్డింగ్

■ శశి రోడ్ శంకుస్థాపన చేసిన

■ ఎమ్మెల్యే కాలే యాదయ్య

■ గ్రంథాల సమస్త చైర్మన్ ఏలుగంటే మధుసూదన్ రెడ్డి

■ గుడ్డి మల్కాపూర్ వైట్ చైర్మన్ చంద్రశేఖర్

■ సర్పంచ్ రాజా సులోచన



**షాబాద్ మే 9 (ప్రజావాణి )** షాబాద్ మండలంలోని పెద్దవేడు గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధికి కీలకంగా నిలిచే డ్వాక్రా భవనాన్ని శనివారం గ్రామ సర్పంచ్ చక్కటి రాజ సులోచన ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. డ్వాక్రా భవనం మహిళా సంఘాల సమావేశాలు, పొదుపు కార్యకలాపాలు, ఉపాధి అవకాశాల విస్తరణకు ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ...మహిళల సాధికారతకు ఇటువంటి భవనాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, లో కుమ్మరి చెన్నయ్య, శాంతమ్మ యాదయ్య, మహేందర్ గౌడ్,మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేతికొచ్చిన పంట అగ్నిపాలు

● కన్నీరుమున్నీరవుతున్న దళిత మహిళా రైతు





**చెన్నారావుపేట మే 09 ప్రజావాణి :** పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీరుతాయని, కష్టానికి ప్రతిఫలం దక్కుతుందని ఆశపడ్డ ఆ రైతుకు విధి వంచన మిగిలింది.చేతికొచ్చిన మక్కజొన్న పంట అగ్నిప్రమాదంలో కాలి బూడిదవ్వడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఈ విషాద ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.?కళ్లముందే కాలిపోయిన కష్టం గ్రామానికి చెందిన బొమ్మెర సౌందర్య అనే దళిత మహిళా రైతుకు 2019లో ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద 2.29 ఎకరాల భూమిని కేటాయించింది. ఆ భూమినే నమ్ముకున్న ఆమె, ఈ ఏడాది అప్పులు చేసి మరీ మక్కజొన్న సాగు చేశారు. పంట బాగా పండి, చేతికి వచ్చే దశలో ఉండగా.. శనివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. మంటలు వేగంగా వ్యాపించడంతో 2.29 ఎకరాల్లోని మక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిదైపోయింది. కళ్లముందే కష్టమంతా బుగ్గిపాలు కావడంతో సౌందర్య కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. సుమారు 250000 రెండు లక్షల యాభై వేల రూపాయల మేర నష్టం వాటిల్లిందని, చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో కాయకష్టం చేసుకుని బతుకుతున్నాం. పంట అమ్ముకుని అప్పులు తీర్చుకుందాం అనుకుంటే, భగవంతుడు మా పొట్ట కొట్టాడు. ఇప్పుడు మాకు దిక్కులేదు అంటూ రోదించింది.?అగ్నిప్రమాదంతో సర్వం కోల్పోయిన తమను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని సదరు దళిత మహిళా రైతు వేడుకుంటున్నారు. అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి, బాధిత కుటుంబాన్ని గట్టెక్కించాలని గ్రామస్థులు సైతం కోరుతున్నారు.

# అందోల్ లో శ్రీ రంగనాథ స్వామి రథోత్సవ వేడుకలు

● పూర్వకాలం నుంచి జరుగుతున్నటువంటి రథోత్సవ స్వామి రథోత్సవ వేడుకలు





**మన సమగ్ర ప్రజావాణి మే 09 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా ఆందోల్ లో శ్రీ రంగనాథ స్వామి రథోత్సవ వేడుకలలో భాగంగా మే 03 నుండి ప్రారంభమైన జాతర వేడుకలు 09-05-2026 అనగా ఈరోజు శ్రీ రంగనాథ స్వామి రథోత్సవ వేడుకలు ఈరోజుతో చివరి రోజు కావడంతో కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా రావడం జరిగింది. మంత్రి చేతుల మీదుగా రథోత్సవానికి హారతి అనంతరం రథోత్సవ ఊరేగింపు కార్యక్రమం మొదలుపెట్టారు.ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు కౌన్సిలర్లు, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తున రైతులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కి వినతి పత్రం

● రైతులను ఇబ్బంది పెట్టకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

● తెలంగాణ ఉద్యమకారుడు పత్తి వేణుగోపాల్ రెడ్డి



**జమ్మికుంట మే 9 (ప్రజావాణి)** రోడ్లపై ధాన్యం ఆరబెట్టే ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు, రైతులను ఇబ్బంది పెట్టకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వీణవంక ఎస్.ఐకి వినతిపత్రం అందజేయడం జరిగింది గ్రామాల్లో సరైన ఆరబెట్టే స్థలాలు లేకపోవడంతో రైతులు గత్యంతరం లేకనే రోడ్లపై ధాన్యం ఆరబోస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులపై కఠిన చర్యలు కాకుండా ప్రమాద నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని కోరడంజరిగిందిప్రత్యేకంగా ధాన్యం ఆరబెట్టే ప్రాంతాల వద్ద బ్యారికేడ్లు హెచ్చరిక సైన్ బోర్డులు రిఫ్లెక్టివ్ సూచికలు ఏర్పాటు చేస్తే వాహనదారులు ముందుగానే అప్రమత్తమై ప్రమాదాలను నివారించవచ్చుఅలాగే రైతులకు ప్రత్యామ్నాయ స్థలాల ఏర్పాటు దిశగా కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగిందిప్రజల ప్రాణ భద్రతతో పాటు రైతుల ఇబ్బందులను అర్థం చేసుకుని సంబంధిత శాఖలు సమన్వయంతో స్పందించాలని కోరుతున్నాము

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న సలీం పాషా ని ఆదుకుందాం



**జమ్మికుంట మే 9 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం, ధర్మారం గ్రామానికి (1వ వార్డు) చెందిన మహమ్మద్ సలీం పాషా గత మే 4వ తేదీ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన తలకి బలమైన గాయం కావడంతో ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందిప్రస్తుత పరిస్థితిఆయన ప్రస్తుతం హన్మకొండలోని అమృత హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారుకోమాలో ఉన్న సలీం పాషా కి ప్రస్తుతం వెంటిలేటర్ పై వైద్యం అందిస్తున్నారువైద్య ఖర్చుల నిమిత్తం రోజుకు సుమారు రూ. 30,000/- ఖర్చవుతోందిమొత్తం చికిత్సకు సుమారు 20 లక్షల రూపాయల వరకు అవసరమవుతాయని వైద్యులు తెలిపారునిరుపేద కుటుంబానికి చెందిన సలీం పాషా ని రక్షించుకోవడానికి ఆ కుటుంబం శక్తికి మించిన పోరాటం చేస్తోంది ఉదారహృదయులైన దాతలు తమకు తోచిన ఆర్థిక సహాయం అందించి, ఒక నిండు ప్రాణాన్ని కాపాడవలసిందిగా వేడుకుంటున్నాముసహాయం చేయాలనుకునే వారు ఈ క్రింది నంబర్కు పంపగలరు Phone Pay / Google Pay N&9618887420 మహమ్మద్ అహ్మద్ పాషా మీరు చేసే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి పెద్ద భరోసానిస్తుంది. దయచేసి ఈ సందేశాన్ని అందరికీ షేర్ చేయండి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అసైన్డ్ భూముల్లో అక్రమ క్రషర్లా యాక్షన్ ఎందుకు తీసుకోలేదని హైడ్రా కమిషనర్ సీరియస్



**హైదరాబాద్:** ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలపై విరుచుకుపడుతున్న హైడ్రా ఇదివరకు ప్రధానంగా బాహ్యవలయ రహదారి (ఓఆర్ఆర్) పరిధిలోనే చర్యలు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో ఉన్న కట్టడాలను నేలమట్టం చేస్తూ హైదరాబాద్‌లో అనేక చెరువులు, కుంటలకు ూర్వ వైభోగాన్ని అందించింది. ఈ క్రమంలో మంగళవారం శంషాబాద్?, గండిపేట మండలాల్లో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న మైనింగ్, స్టోన క్రషింగ్, రెడీ మిక్స్ కాంక్రీట్ (ఆర్ఎమ్‌సీ) యూనిట్లను సైతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు హైడ్రా ధ్వంసం చేసింది. అయితే, ఓఆర్ఆర్‌కు కేవలం ఒక కిలోమీటం సమీపంలో ఉన్న అజీజ్? నగర్‌లోనూ ఈ తరహా కార్యకలాపాలు యథేచ్ఛగా సాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని 'ఈనాడు – ఈటీవీ భారత్?'లో 'అవుటర్ వెలుపల కూల్చేదెవరు' అన్న శీర్షికతో ప్రచురితమైన కథనానికి హైడ్రా కమిషనర్ స్పందించారు.లెక్క తేలుస్తున్న అధికారులు : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ 'ఈనాడు– ఈటీవీ భారత్' కథనాన్ని తీవ్రంగా పరిగణించారు. వెంటనే దీనికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయా ప్రదేశంలో నిబంధనలకు తిలోదకాలిచ్చి కొనసాగిస్తున్న కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగంతో పాటు మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పీసీబీ), రెవెన్యూ అధికారులను సైతం విచారణకు ఆదేశించారు. ఈ మేరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా వెలిసిన స్టోన్‌క్రషర్, రెడీ మిక్స్ కాంక్రీట్ యూనిట్ల పూర్తి గణాంకాలతో పాటు ఇతర సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ బాధ్యతలను కమిషనర్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ తెలుస్తోంది.అధికారులపై కమిషనర్ సీరియస్ : మొయినాబాద్ పురపాలిక ప్రాంతమైన అజీజ్‌నగర్ పరిధిలో అనుమతులు లేకుండా క్రషర్లు, రెడీమిక్స్ ప్లాంట్లు నడుపుతుండటాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్?గా తీసుకు న్నారు. నిబంధనలు ఉల్లంఘించి యూనిట్లు నిర్వహిస్తున్నా ఇంతవరకు వాటిపై చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో శంషాబాద్, గండిపేటతో పాటు మొయినాబాద్ మండలాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న యూనిట్ల లెక్క తేల్చేందుకు అధికారులు రంగంలోకి దిగారు.అసైన్డ్? భూముల్లో అక్రమ దందా : రైతులు వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం అప్పగించిన అసైన్డ్ చేసిన భూముల్లోనే అజీజ్‌నగర్‌లో రెడీ మిక్స్ ప్లాంట్లను నిర్వహిస్తున్నారు. మొత్తం 10 ఎకరాల సర్కార్ భూముల్లో అనుమతులు లేకుండా చేపడుతున్న కార్యకలాపాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో పాటు రెవెన్యూ అధికారులు సైతం అడ్డుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాలుష్యం వెదజల్లుతుండటంతో సమీపంలో ఉన్న హిమాయత్? సాగర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అవుటర్ పరిధిలో సహజ సంపదను కొల్లగొట్టి, పరిసర ప్రాంతాలను ధుమ్ము, ధూళితో కాలుష్యం చేస్తున్న ఆయా క్రషర్లు, ఆంఎమ్‌సీ యూనిట్ల ఆగడాలపై 'ఈనాడు – ఈటీవీ భారత్' వరుస కథనాలు ప్రచురించింది. వీటిపై స్పందించిన యంత్రాంగం తాజాగా అజీజ్‌గర్ విషయాన్నీ వెలుగులోకి తీసుకురావడంతో అవుటర్ వెలుపలా అక్రమ కట్టడాలు, మైనింగ్‌లపైనా కొరడా ఝుళిపించినట్లయింది.మా దృష్టికి తీసుకురావాలి : స్థానికంగా అక్రమ మైనింగ్ జరుగుతోందని తెలిస్తే సమాచారం అందజేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్? ప్రజలను కోరారు. మైనింగ్ చేసే క్రమంలో కాంక్రీట్ ప్లాంట్లు దుమ్ము రేపుతున్నా, అనుమతులు లేకుండా క్రషర్లు నిర్వహిస్తున్నా వెంటనే తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవుటర్ లోపల ఉన్న వాటిపైనే కాకుండా, అవుటర్ వెలుపల కిలోమీటర్ పరిధిలో ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం ఇచ్చేందుకు 9000113667కి సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

# హైదరాబాద్‌కు ప్రధాని మోదీ రాక.. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు




**హైదరాబాద్, మే 09:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఆదివారం) భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ రేపు మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు (స్రా+), స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ (ఉ=ు) రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రేపు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు

# ఎంత మంది అమ్మాయిలనైనా నాశనం చేయొచ్చు అన్నట్టు కేసులు



**హైదరాబాద్:** రాల బాలికకు ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేసిన ఘటనలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. సదరు బాలికకు బండి సంజయ్ కుమారుడు బలవంతంగా మద్యం తాగించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని తెలుస్తోంది. కాగా ఈ విషయమై బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ మీద పోక్సో కేసు నమోదు చేయడానికి ఎందుకంత అలస్యం చేశారని ప్రశ్నించారు.17 సంవత్సరాల బాలికకు బండి సంజయ్ కొడుకు భయపడ తాడని ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నా రు..? ఆయన మహీంద్రా యూనివర్సిటీలో నాయక్, ఖల్నాయక్, దబాంగ్ రేంజ్‌లో గొడవలు చేశాడని.. మహీంద్రా యూనివర్సిటీలో విద్యార్థులను కొడితే బండి సాయి భగీరథ్ మీద రెండు ఎఫ్ఐఆర్లు అయ్యాయి. ఇలాంటి బండి సాయి భగీరథ్ 17 ఏళ్ల మైనర్ బాలికకు భయపడుతాడా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.లో పని చేసి ఇటీవల బీజేపీలో చేరిన ఒక జర్నలిస్ట్ బండి సంజయ్ కొడుకు కేసుకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నాడని.. నిన్న రాత్రి 10 గంటలకు అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఉండగా ఈ ఎ6 జర్నలిస్ట్ కేసు డ్రాప్ చేయండని రాయబారం జరిపాడన్నారు. బండి సంజయ్ ప్రోద్బలంతో ఏప్రిల్ నెలలో ఈ అమ్మాయి మీద కేసు పెట్టారు. బండి సంజయ్ కొడుకు ఆ కుటుంబానికి రూ.50 వేలు ఇచ్చానని రాశారు.. అవి ఇచ్చినట్లు కనీసం ఆధారం కూడా చూపించకుండా బట్టకాల్చి మీద వేశారని ఆరోపించారు.బండి సంజయ్ కొడుకు మీద కేవలం 2,3 సంవత్సరాలు శిక్ష పడే కేసులు పెట్టారని.. దీనీూా సెక్షన్ 74, 75, సెక్షన్ 11, 12 పోక్సో యాక్ట్ లాంటి కేసు అంటే స్టేషన్ బెయిల్ వచ్చే కేసులు పెట్టారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

# డిజిటల్ అరెస్ట్ లేదని చెప్పినా వినడం లేదు – సైబర్ నేరగాళ్లకు లక్షల్లో సమర్పించుకుంటున్నారు!

**హైదరాబాద్:** నేరాలపట్ల అప్రమత్తత కోసం చేసే ప్రచారాన్ని కూడా నేరగాళ్లు తమకు అనుకూలంగా మల చుకుంటున్నారు. అవగాహనతో వచ్చే భయాన్ని ఆయుధంగా మలచుకుంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులను టార్గెట్ చేసుకుని కోట్లు కొల్లగొడుతున్నారు. అధికారుల పేరు చెప్పి అందినకాడికి దోచుకుంటున్నారు. ఇంతకీ వారు ఏం చెప్పి ప్రజలను భయపెడుతున్నారు? అమాయకపు ప్రజలను ఎలా దోచుకుంటున్నారు.?మాఫియా డాన్‌లు ఉన్నారో లేదో తెలియదు గానీ వాళ్ల పేర్లు చెప్పి చాలా మంది పెద్దమొత్తంలో వసూళ్లకు పాల్పడుతుంటారు. ఎలా అంటే వాళ్ల పేరు చెబితే ప్రజలకు కలిగే భయాన్ని వాళ్లు వాడుకుంటారు. అలాగే సీబీఐ, ఈడీ, ముంబయి క్రైమ్ బ్రాంచ్, సైబర్ సెక్యూరిటీ సెల్ వంటి పేర్లు చెబితేనే ప్రజలు హడలిపోతారు. ఇలాంటి కేసుల్లో ఇరుక్కుంటే జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందని భయపడిపోతుంటారు. సరిగ్గా దీన్నే సైబర్ నేరగాళ్లు క్యాష్ చేసుకుంటున్నారు. అధికారుల పేర్లు చెప్పి మరింత భయపెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారు. కేసుల్లో ఇరుక్కున్నారంటూ మాటలతో మభ్యపెట్టి, వీడియోకాల్స్‌తో బెదరగొట్టి కోట్లు



కొల్లగొడుతున్నారు.రాత్రి, పగలు తేడా లేకుండా వీడియో కాల్స్? : హైదరాబాద్‌లోని మాదాపూర్ కాకతీయ హిల్స్‌కు చెందిన ఓ విశ్రాంత ఉద్యోగికి ఏప్రిల్ 3న ఓ ఫోన్‌కాల్ వచ్చింది. తాము సీబీఐ అధికారులమంటూ అవతలివారు పరిచయం చేసుకున్నారు. మీరు ఉగ్రవాదులకు నిధులు సమకూర్చినట్లు మాకు సమాచారం ఉందని మీపై కేసు నమోదైందని చెప్పడంతో హడలిపోయాడు. ఉగ్రవాదులు, సీబీఐ పేరు చెప్పేసరికి ఆ వృద్ధుడు భయపడిపోయాడు. ఈ కేసులో మిమ్మల్ని నిందితుడిగా చేర్చడంతో విచారణ చేస్తున్నట్లు నమ్మించారు. ఈ కేసుతో తనకెలాంటి సంబంధంలేదని బాధితుడు చెప్పినా పట్టించుకోలేదు. వెంటనే వీడియోకాల్ చేయాలని చెప్పగా వాళ్లు చెప్పినట్లే బాధితుడు వీడియో కాల్ చేశాడు. నిజంగా మీరు ఏ తప్పు చేయకపోతే భయపడాల్సిన పనిలేదని మేము నీకు సహకరిస్తామని చెప్పారు. తాము చెప్పే వరకు వీడియోకాల్‌లోనే ఉండాలని, సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఇతరులతో మాట్లాడవద్దని హెచ్చరించారు.రూ.1.90 కోట్లు వసూలు చేసిన సైబర్? నేరగాళ్లు : నగదు లావాదేవీ కేసు నేపథ్యంలో మీ ఖాతాలో ఉన్న డబ్బు మొత్తం మాకు ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరతారు. ఈ కేసుతో మీకు సంబంధం లేదని తేలితే వడ్డీతో సహా తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలుకుతారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు విరమించుకోవాలని బంగారం తాకట్టు పెట్టి డబ్బు తీసుకురావాలని సూచిస్తారు. ఆ విధంగా బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్లు తాకట్టు పెట్టించి సుమారు రూ. కోటీ 90 లక్షలు బదిలీ చేయించుకుంటారు. దాదాపు మూడువారాలపాటు ఆ విశ్రాంత ఉద్యోగిని హింసించారు. నిద్రకూడా పోనివ్వకుండా భయపెడుతూ డబ్బులు బదిలీ చేయించుకున్నారు.

ఎవరికీ చెప్పకండి అంటూ బెదిరింపులు : అదే విధంగా కాప్రాకు చెందిన ఓ వృద్ధుడికి మహిళ ఫోన్ చేసింది. తాము ట్రాయ్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పింది. మీ ఫోన్ నెంబరు నుంచి చట్ట విరుద్ధ వీడియోలు, సందేశాలు వెళ్లినందుకు ముంబయి క్రైమ్ బ్రాంచ్‌లో కేసు నమోదైందని బెదిరించింది. అలాగే మనీలాండరింగ్ కేసులోనూ మీ ప్రమేయం ఉన్నట్లు తేలిందని చెప్పగానే వృద్ధుడు మరింత భయపడ్డాడు. సాయం చేస్తామంటూ వీడియోకాల్‌లోకి తీసుకుని మాట్లాడి నమ్మించారు. ఇది జాతీయ భద్రతకు చెప్పి రాత్రి, పగలు తేడా లేకుండా వీడియోకాల్స్ చేస్తూనే మొత్తం రూ.కోటి 16 లక్షలు కాజేశారు.ఆ కాల్స్?ను నమ్మొద్దని సూచ నలు : డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. సీబీఐ, ట్రాయ్, పోలీసుల పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మొద్దని సూచిస్తున్నారు. ఎలాంటి దర్యాప్తు అయినా అధికారులు ఫోన్ లేదా వీడియోకాల్ ద్వారా చేయరని, డబ్బులు బదిలీ చేయమని ఎప్పుడూ అడగరని చెప్పారు.

# ఆదిలాబాద్‌లో రగులుతున్న సూరీడు వాంతులు, విరేచనాల బారిన చిన్నారులు

**ఆదిలాబాద్:** 'తెలంగాణ కశ్మీర్'గా పేరుగాంచిన ఆదిలాబాద్‌లో సూర్యుడు రగిలిపోతున్నాడు. భానుడి ఎండ తీవ్రతకు చిన్నారులు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. వడదెబ్బ తగిలి ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతిరోజు 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల సమయంలో బయట జనాలు కనిపించడమనేది గగనమైపోయింది. పచ్చని చెట్లు, ప్రకృతి సోయగాలతో నిండిపోయిన జిల్లాలో ప్రస్తుతం 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీని ప్రభావం చిన్న నుంచి పెద్దల వరకు అందరిపై పడి, ఆసుపత్రలలో చికిత్స తీసుకునేలా చేస్తుంది.జిల్లాలోని కోలిపురకు చెందిన హురేర్(11), ఖతీజ(9)లు ఒకే కుటుంబానికి చెందినవారు. ఈ ఇద్దరు పిల్లలకు వారం రోజుల నుంచి శరీరంపై దద్దుర్లు వచ్చాయి. వారిని వారం రోజుల కిందట రిమ్స్ పిల్లల వార్డుకు తీసుకెళ్లారు. అధికమైన ఎండల కారణం వల్లే పిల్లలు అస్వస్థతకు గురైనట్లు డాక్టర్లు చెప్పారువేడిగాలుల వల్ల పిల్లలకు డయేరియా : గడిచిన కొంత కాలంగా ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నా యి. దీనివల్ల చాలామంది వడదెబ్బను ఎదుర్కొంటున్నారు. కొందరైతే వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇలా అస్వస్థతకు గురవుతున్నవారిలో చిన్నారుల సంఖ్య ఎక్కువగా ఉంది. పిల్లలు నీడలో ఉన్నప్పటికీ కూడా వేడిగాలులు వీయడం వల్ల డయేరియాతో బాధ పడుతున్నారు. ఏప్రిల్ నెలలో జిల్లాలోని నిమ్స్? హాస్పిటల్‌లో 6,066 మంది ఈ లక్షణాలతో చికిత్సలు పొందారు. బోథ్ సీహెచ్‌సీకి అయితే ప్రతి రోజూ 250 మంది బాధితులు వస్తున్నారు. వీరిలో 40 మంది వరకుఎండల వల్ల అనారోగ్యంతో వచ్చినవారే ఉంటున్నారు. అస్వస్థతకు గురైన తొమ్మిది నెలల పాప :




ఎండదెబ్బకు తొమ్మిది నెలల పాప 'ప్రియాంక' వాంతులు చేసుకుంది. తనని ఈ నెల 2న రిమ్స్?లో చేర్పించారు. ఎండ ఉష్ణోగ్రతల జ్వరం వచ్చిందని డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. వేడి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ప్రియాంక శరీరంపై ఎర్రని దద్దుర్లు కూడా ఏర్పడ్డాయి. కేవలం జిల్లాలోనే కాదు ఏజెన్సీ ప్రాంతాల్లోనూ సూర్యుడి తీవ్రత అధికంగా ఉంది. గాదిగూడ, ఇంద్రవెల్లి, నార్నూర్, జైనూర్ వంటి మండలాల ప్రజలు వడదెబ్బను ఎదుర్కొంటున్నారు. ఉట్నూరు ప్రభుత్వ హాస్పిటల్?కి రోజూ 400 మందికి పైగా ప్రజలు చికిత్స తీసుకుంటున్నారు. ఇందులో కొందరు వాంతులు, విరేచనాలు, జ్వరాల బారిన పడుతున్నారు.ఆరు పడకల ఆసుపత్రిలో రోగుల ఇక్కట్లు : ఇంద్రవెల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజు 300కు పైగా రోగులు వస్తుంటారు. ఉన్నాయి. దీంతో రోగులు ఎక్కువ మంది వెళితే ఇబ్బంది పడాల్సి వస్తుంది. దీనికి తోడుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే అంతా చీకటిమయం అవుతుంది. దీనివల్ల ఫ్రిజ్?లో నిల్వ చేసే మందులు పాడయ్యే అవకాశం ఉంది.ఎండ చి జాగ్రత్తపడాలంటే తీసుకోవాల్సిన చర్యలు

# ఊసే లేని రాజీవ్ యువ వికాసం




**వరంగల్:** తెలంగాణలో కొత్త ప్రభుత్వం అందిస్తానన్న పథకం కోసం కోటి ఆశలతో యువత ఎదురు చూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారు ప్రవేశపెట్టిన పథకాలలో ఒకటి రాజీవ్ యువ వికాసం. ప్రభుత్వం కొలువు దీరిన సంవత్సరం తర్వాత నిరు ద్యోగుల నుంచి సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులను కోరింది. స్వయం ఉపాధి కోసం వివిధ యూనిట్లకు సరిపడా రుణాలు రూ. 50 వేల నుంచి 4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించనున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడగానే ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత కులం,ఆదాయ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగారు. సం తోషంగా తమ కులం, ఆదాయం, బ్యాంకు, రేషన్ తదితర వివరాలను పొందుపరిచి మండల పరిషత్ కార్యాయలయంలో సమర్పించారు. ఇకపై ప్రభుత్వం అందించే రుణంతో సొంత వ్యాపారం మొదలుపెట్టి జీవితంలో స్థిరపడాలన్న యువత ఆశలు సంవత్సరం గడిచినా రుణాలు రాకపో వడంతో వారి ఆశలు గాలిలో కలిసిపోయాయి. దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ వాటి ఊసే ఎత్తకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు.

# సంగారెడ్డి సెంట్రల్ జైలు నుంచి బీఆర్ఎస్ నేత క్రిశాంక్ విడుదల




**సంగారెడ్డి, మే 9:** కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ వ్యాఖ్యానించారు. శనివారం) ఉదయం కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుంచి క్రిశాంక్ విడుదలయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ఏటీఎం కాద్ద కాల్పులు జరిపి దొంగలు పారిపోయారని, కరీంనగర్ జ్యువెలరీ షాపులో దొంగలు కాల్పులు జరిపి నగలు ఎత్తుకెళ్లారని అన్నారు.సీపీ సుమతికి అర్ధరాత్రి రక్షణ లేకుండా పోయిందని క్రిశాంక్ అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్‌లోనే రక్షణ లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై కాకుండా శాంతి భద్రతలపై దృష్టి సారించాలని హితవుపలికారు. మీడియా వాళ్లతో కూడా మాట్లాడితే ఎందుకు మాట్లాడావని అడుగుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ ఫోన్లు ట్యాపింగ్, వైఫై హ్యాకింగ్ చేస్తుందన్న అనుమానం కలుగుతోందని క్రిశాంక్ పేర్కొన్నారు.

# ఎలుకల మందు తాగి ఆటో నడిపిన డ్రైవర్.. మధ్యలో సడన్‌గా.

**సంగారెడ్డి, మే 09:** జిల్లాలోని చౌటకూర్ వద్ద జాతీయ రహదారి 161పై శనివారం రోడ్డు ప్రమాదం చోటు జరిగింది. కుటుంబ కలహాల నేప థ్యంలో ఓ వ్యక్తి ఎలుకల మందు తాగి ఆటో నడపడం.. ప్రమాదానికి దారితీసింది. మందు ప్రభావంతో ఆటోను కంట్రోల్ చేయలేక రోడ్డు పక్కన ఆరబోసిన వరి కుప్పలను ఢీకొట్టడంతో వాహనం బోల్తా పడింది. సదరు ఆటో డ్రైవర్ గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురైన అతను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని, ల మందు తాగి ఆటో నడిపాడు. ఆటో చౌటకూర్ శివారులోకి రాగానే డ్రైవర్ అస్వస్థతకు గురవడంతో వాహనం నియంత్రణ కోల్పోయింది. రోడ్డుపైనే ఉన్న వరి కుప్పలపైకి దూసుకెళ్లడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని డ్రైవర్‌ను బయటకు తీశారు. అతని వద్ద ఉన్న కాగితాలను పరిశీలించగా, తన ఆత్మహత్యాయత్నానికి కారణమైన కొందరు వ్యక్తుల పేర్లను అందులో రాసి ఉన్నట్లు గుర్తించారు. బాధితుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి () తరలించారు. సమాచారం అందుకున్న పుల్కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు గల కారణాలు, ఆ లేఖలో ఉన్న వ్యక్తుల వివరాలపై విచారణ చేస్తున్నారు.విజయవాడ జాతీయ రహదారిపై ప్రమాదంవనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయవాడ జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం సంభవించింది. మితిమీరిన వేగం ఇద్దరు యువతుల జీవితాల్లో విషాదాన్ని నింపింది. పోలీసుల కథనం ప్రకారం.. వేగంగా వచ్చిన ఒక టయోటా కారు.. ముందు వెళ్తున్న థార్ కారును బలంగా ఢీకొట్టింది. అనంతరం నియంత్రణ కోల్పోయిన టయోటా కారు.. అదే సమయంలో రోడ్డు దాటుతున్న ఇద్దరు యువతులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అంజలి (19) అనే యువతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మరో యువతి పూజిత తీవ్రంగా గాయపడటంతో, స్థానికులు ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటనా స్థలానికి చేరుకున్న వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.



# కొత్త అవతారంలోకి రోహిత్ శర్మ!



ఇండియన్ క్రికెట్ దిగ్గజం, సిక్సర్ల మెషిన్ రోహిత్ శర్మ ఇప్పుడు సరికొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతున్నాడు. కేవలం క్రికెట్ పిచ్‌కే పరిమితం కాకుండా టెలివిజన్ ప్రపంచంలోకి తన అరంగేట్రం ఖరారు చేశాడు. దీనికి సంబంధించిన ఒక ఇంట్రెస్టింగ్ టీజర్‌ను సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్ రిలీజ్ చేసింది. ఈ టీజర్ చూస్తుంటే రోహిత్ ఒక స్పెషల్ షోతో రాబోతున్నట్లు అర్థమవుతోంది. త్వరలోనే ఈ షో టైటిల్, కాన్సెప్ట్ గురించి మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరపున రోహిత్ శర్మ తన క్లాస్ చూపిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనే 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 174.01 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేస్తూ పాత రోహిత్ ను గుర్తు చేస్తున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా 7,267 పరుగులతో రికార్డుల్లో ఉన్నాడు. కెప్టెన్‌గా ముంబైకి ఐదు టైటిల్స్ అందించిన ఘనత కూడా అతనికే సొంతం. 2007లో అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన రోహిత్, మూడు ఫార్మాట్లలో తిరుగులేని ప్లేయర్ గా ఎదిగాడు. ఓవరాల్ గా 508 మ్యాచ్‌ల్లో 20,109 పరుగులు సాధించాడు. ఇందులో 50 సెంచరీలు, 111 అర్థసెంచరీలు ఉన్నాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలను కెప్టెన్ గా, ప్లేయర్ గా గెలిచిన అరుదైన రికార్డు రోహిత్ ఖాతాలో ఉంది. టీ20 ఇంటర్నేషనల్స్ లో 4,231 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచిన రోహిత్, 2024 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ఆ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం రోహిత్ ఫోకస్ అంతా 2027లో సౌత్ ఆఫ్రికా, జింబాబ్వే వేదికలుగా జరగబోయే వన్డే వరల్డ్ కప్ మీద ఉంది. ఇందుకోసం అతను తన ఫిట్‌నెస్ ను భారీగా మెరుగుపరుచుకున్నాడు. వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఆటగాడు రోహిత్. 264 పరుగుల అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది. టెస్టుల్లో కూడా 40కి పైగా సగటుతో 4,301 పరుగులు చేసి తన సత్తా చాటుకున్నాడు. రోహిత్ కేవలం బ్యాటింగ్ తోనే కాదు, మైదానంలో తన హావభావాలు, స్టంప్ మైక్ లో రికార్డ్ అయ్యే సరదా మాటలతో ఎప్పుడూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ ఉంటాడు. అతని కామెడీ టైమింగ్, సెటైర్లు నెటిజన్లకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తాయి. బహుశా ఇదే క్వాలిటీ అతన్ని ఇప్పుడు టీవీ షో వైపు నడిపించి ఉండొచ్చు. క్రికెట్ పిచ్ పై ప్రత్యర్థులను వణికించే హిట్‌మ్యాన్, ఇప్పుడు బుల్లితెరపై ప్రేక్షకులను ఎలా మెప్పిస్తాడో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సీఎస్కే నుంచి వైదొలగిన ధోనీ!

ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ధోనీ అసలు కనిపించడం లేదు. అదిగో వస్తున్నాడు..ఇదిగో వస్తున్నాడని చెప్పి..ఇప్పుడు లీగ్ చివరి దశకు చేరుకుంది. అయితే ధోనీ రాకపై ఇప్పుడు అతని ఫ్యాన్స్‌కు షాకింగ్ వార్త తెలుస్తోంది. ఎంఎస్ ధోనీ ఇకపై ఆటగాడిగా కొనసాగడం కష్టంగా పరిస్థితి కనిపిస్తోంది. కానీ, ధోనీ రిటైర్మెంట్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖెల్ క్లార్క్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సీఎస్కే నుండి రిటైర్ అయిన తర్వాత ధోనీకి క్రికెట్‌తో ఎలాంటి సంబంధం లేదని మైఖేల్ క్లార్క్ సంచలన ప్రకటన చేశారు. సీఎస్కే జట్టుకు ప్రతీక అయిన ధోనీ 2026 ఐపీఎల్ సిరీస్‌తో రిటైర్ అయినట్టే అని.. సీఎస్కే జట్టులో అతనికి కీలక పాత్ర ఇస్తానని చెబుతున్న తరుణంలో, రిటైర్మెంట్ తర్వాత తన ఆటతో ఎలాంటి సంబంధం ఉండదని ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైఖేల్ క్లార్క్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అనగానే మనకు గుర్తొచ్చే ముందుగా ధోనీదే. అయితే, అతను ఈ ఏడాది ఐపీఎల్‌తో రిటైర్ అవుతాడని అంటున్నారు. ఈ సీజన్ ప్రారంభంలో ధోనీ ఆడతాడని భావించినా.. గాయం కారణంగా 2026 ఐపీఎల్ ప్రారంభం నుంచే ఆటకు దూరమయ్యాడు. ఈ విషయం అభిమానులను



తీవ్ర నిరాశకు గురిచేసింది. గత ఐపీఎల్ సీజన్‌లోనే నడుము నొప్పితో బాధపడిన అతను, ఈ సీజన్‌లో కూడా దానితో ఇబ్బంది పడుతున్నాడు. ఈ కారణంగా, అతను ఇంకా చెన్నై తుదిజట్టులో అవకాశం ఉండడం లేదు.ఎంఎస్ ధోనీ నెట్స్‌లో ప్రాక్టీస్ కొనసాగిస్తూ బ్యాటింగ్‌లో రాణిస్తున్నాడని సీఎస్‌కే జట్టు కోచ్‌లు చెబుతున్నారు. అయితే, అతను పరుగెత్తి పరుగులు చేయలేకపోతున్నాడని అంటున్నారు. ఈ కారణంగా, అతనికి ఇంకా జట్టులో చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైఖేల్ క్లార్క్ ధోనీ గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. ఇటీవలే ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న మైఖేల్ క్లార్క్ ఈ విధంగా స్పందించాడు. "ధోనీ కంటే గొప్ప వికెట్ కీపర్ మరొకరు ఉన్నారని నన్ను ఎవరూ ఒప్పించలేరు. ధోనీ నేటికీ టీ20 క్రికెట్‌లో అత్యుత్తమ వికెట్ కీపర్‌లలో ఒకడు. అతను సాధారణ ఆటగాడు కాదు, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న క్రికెట్ దిగ్గజం. కాబట్టి, అతను రిటైర్ అవ్వాలని చెప్పేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి" అని అన్నాడు. ధోనీ రిటైర్ అయ్యాక, అతను క్రికెట్ ప్రపంచంలో కనిపించకోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అదే విధంగా ధోనీ కామెంటరీ చేసే అవకాశం కూడా తక్కువగానే ఉంది. కానీ, అతను చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు రాబోయే కాలంలో మెంటార్‌గా పనిచేసినా ఆశ్చర్యం అక్కర్లేదు. అతను పూర్తిస్థాయి కోచ్‌గా వ్యవహరించడం కూడా సాధ్యం కాదు. కాబట్టి అభిమానులు ఉత్సాహం పరచడం సహా జట్టును దగ్గరుండి ప్రోత్సహించేందుకు ధోనీ అవసరం ఉండొచ్చు.

# క్రీడా మంత్రిగా మాజీ క్రికెటర్!

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మాజీ టీమిండియా పేసర్ అశోక్ దిండా నూతన క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో, క్రీడా రంగంలో విశేష అనుభవమున్న దిండాకు ఈ పదవి దక్కింది.

బీజేపీ మొత్తం 294 స్థానాలకు గాను 206 సీట్లను గెలుచుకుని అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ విజయ పరంపరలో దిండా మొయినా నియోజకవర్గం నుంచి వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2021లో తొలిసారి ఎమ్మెల్యే అయిన ఆయన, ప్రతిపక్ష హోదా నుంచి ఇప్పుడు నేరుగా కేబినెట్ మంత్రిగా పదోన్నతి పొందారు. మంత్రి పదవి కోసం ఎమ్మెల్యే సౌరవ్ సిక్దర్, మాజీ హాకీ స్టార్ భరత్ ఛెత్రి వంటి వారి నుంచి అశోక్ దిండాకు తీవ్ర పోటీ ఎదురైంది.

క్రీడా రంగంలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవం, క్షేత్రస్థాయి సమస్యలపై అవగాహన బెంగాల్ క్రీడలకు మేలు చేస్తాయని భావించిన అధిష్టానం, దిండా వైపే మొగ్గు చూపింది.బెంగాల్ క్రీడా శాఖ బాధ్యతలు వరుసగా ఇద్దరు క్రికెటర్లకే దక్కడం విశేషం. గత తృణమూల్ ప్రభుత్వంలో మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ క్రీడా మంత్రిగా ఉండగా, ఇప్పుడు అశోక్ దిండా ఆ బాధ్యతలను స్వీకరించారు. అశోక్ దిండా క్రికెట్ కెరీర్‌కు క్రీడాభిమానుల్లో గొప్ప గౌరవం ఉంది. 2008లో ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వచ్చి, తనదైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు.భారత్ తరపున 13 వన్డేలు, 9 టీ20లు ఆడిన ఆయన, డొమెస్టిక్ క్రికెట్‌లో బెంగాల్ జట్టుకు వెన్నెముకగా నిలిచారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఏకంగా 420 వికెట్లు పడగొట్టి తన సత్తా చాటారు. 2021లో క్రికెట్‌కు స్వస్తి చెప్పిన దిండా, ఇప్పుడు రాజకీయ మైదానంలో క్రీడా మంత్రిగా తన రెండో ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించారు.

# వినేశ్ ఫొగాట్‌కు డబ్ల్యూఎఫ్ఐ షోకాజ్ నోటీసులు

స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) శనివారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆమె క్రమశిక్షణారాహిత్యానికి, డోపింగ్ నిరోధక నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఆరోపించింది. రిటైర్ అయిన అథ్లెట్లు, తిరిగి పోటీల్లో పాల్గొనాలంటే, యూడబ్ల్యూడబ్ల్యూ డోపింగ్ నిరోధక నిబంధనల ప్రకారం, ముందస్తుగా 6 నెలల నోటీసును తప్పనిసరిగా ఇవ్వాలి. కానీ వినేశ్ దీనిని పాటించలేదని, అందుకే ఆమెను 2026 జూన్ 26 వరకు దేశీయ ఈవెంట్లలో పోటీ చేయడానికి అనర్హురాలిగా ప్రకటిస్తున్నట్లు సమాఖ్య పేర్కొంది. డబ్ల్యూఎఫ్ఐ తన 15 పేజీల నోటీసులో, వినేశ్ ప్రవర్తన దేశానికి అవమానం కలిగించిదని, భారత రెజ్లింగ్ ప్రతిష్టను దెబ్బతీసిందని పేర్కొంది. డబ్ల్యూఎఫ్ఐ రాజ్యాంగం, యూడబ్ల్యూడబ్ల్యూ అంతర్జాతీయ రెజ్లింగ్ నిబంధనలు, డోపింగ్ నిరోధక నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించింది. వినేశ్‌పై ప్రధానంగా 4 ఆరోపణలు చేసిన భారత రెజ్లింగ్ సమాఖ్య, వాటికి ఆమె వివరణ ఇవ్వాలని కోరింది. అవి ఏమిటంటే 2024 పారిస్ ఒలింపిక్స్‌లో బరువు పెరగడం వల్ల అనర్హతకు గురవ్వడం, డోపింగ్ నిరోధక నిబంధనల ప్రకారం, అథ్లెట్ ఎక్కడ ఉన్నారో తెలపాలి (వేర్ ఎబౌట్స్). కానీ ఆమె ఆ విషయాన్ని ఎందుకు చెప్పలేదు. 2024 మార్చిలో ఐఓఏ నియమించిన అడ్-హాక్ ప్యానెల్ నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్‌లో ఆమె రెండు వేర్వేరు బరువు విభాగాల్లో పోటీ చేయడం. ఇంకా క్రమశిక్షణ రాహిత్యానికి సంబంధించిన ఆరోపణలపై వినేశ్ వివరణ ఇవ్వాలని భారత రెజ్లింగ్ సమాఖ్య తేల్చిచెప్పింది. మరోవైపు మే 10 నుంచి మే 12 వరకు గోండాలో జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌తో సహా ఏ



దేశీయ ఈవెంట్‌లోనూ వినేశ్ ఫొగాట్ పాల్గొనడానికి అర్హురాలు కాదని భారత రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. ఈ ఏడాది జూన్ 26 వరకు ఇది వర్తిస్తుందని పేర్కొంది. వాస్తవానికి ఈ టోర్నమెంట్‌ను తన పునరాగమనం (కమ్-బ్యాక్) ఈవెంట్‌గా వాడుకోవాలని వినేశ్ ఫొగాట్ భావించారు. కానీ తాజా నిషేధంతో ఆమె అందులో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయారు."ఇకపై ఏ రెజ్లింగ్ పోటీల్లోనైనా ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం వహించాలంటే, వినేశ్ ఫొగాట్ ఎలాంటి డోపింగ్ నిరోధక నియమాలను ఉల్లంఘించలేదని ఫెడరేషన్ సంతృప్తి చెందాలి" అని డబ్ల్యూఎఫ్ఐ తన నోటీసులో పేర్కొంది. అయితే ఈ నోటీసుపై స్పందించడానికి ఆమెకు 14 రోజుల సమయం ఇచ్చారు. పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్ మ్యాచ్‌లో అధిక బరువు కారణంగా వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. దీనితో ఆమె 2024లో రిటైర్‌మెంట్ ప్రకటించారు. అయితే తర్వాత మనస్సు మార్చుకున్న ఆమె, గోండాలో ప్రారంభమయ్యే నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ ఈవెంట్‌లో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. అయితే తాను గోండా ఈవెంట్‌లో పాల్గొనకుండా డబ్ల్యూఎఫ్ఐ అడ్డుకుంటోందని వినేశ్ ఇంతకు ముందే ఆరోపించారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఫిర్యాదు చేసిన ఆరుగురిలో తాను కూడా ఉండడమే ఇందుకు కారణమని ఆమె పేర్కొన్నారు. అయితే, వాడా (డబ్ల్యూఏడీఏ) నిబంధనలు పాటించడం విషయంలో రాజీ పడలేమని, వినేశ్ తన అర్హతను కచ్చితంగా నిరూపించుకోవాల్సి ఉంటుందని భారత రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. "వాడా నిబంధనలను వినేశ్ సరిగ్గా పాటించారో, లేదో మనం చూడాలి. రిటైర్‌మెంట్ తర్వాత తిరిగి క్రీడల్లోకి రావడానికి అవసరమైన అర్హతలను ఆమె సాధించినట్లు ఇంకా రుజువు కాలేదు. మళ్లీ పోటీ చేయడానికి అర్హత సాధించాలంటే, ఆమె తప్పనిసరిగా 6 నెలల నోటీసు వ్యవధిని పూర్తి చేయాలి" అని డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్ సింగ్ పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్ నాటి సమస్యలను లేవనెత్తి, వాటి ఆధారంగా షోకాజ్ నోటీసులు ఎందుకు జారీ చేశారని విలేకరులు ప్రశ్నించగా, "ఆ సమయంలో డబ్ల్యూఎఫ్ఐ సైడ్‌లైన్స్‌లో ఉంది. తాత్కాలిక కమిటీయే వ్యవహారాన్నీ నడుపుతోంది. అంతేకాక, ఆమె పారిస్ గేమ్స్ తరువాత రిటైర్ అయ్యారు. కనుక ప్రశ్నలు అడగడానికి సమయం లేకుండా పోయింది. మళ్లీ ఇప్పుడు ఆమె తిరిగి రావాలని అనుకుంటున్నారు కాబట్టి సమాఖ్య అడిగిన వాటికి వివరణ ఇచ్చితీరాలి" అని సంజయ్ సింగ్ స్పష్టం చేశారు.

# అక్షర్ పటేల్ బ్యాటింగ్ వైఫల్యం..

ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ముఖ్యంగా ఆ జట్టు సారథి అక్షర్ పటేల్ బ్యాటింగ్ ఫామ్ టీమ్ మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. శుక్రవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ అక్షర్ కు ఒక పీడకలలా మిగిలిపోయింది. ఈ సీజన్ లో అతను బ్యాట్ తో అస్సలు ప్రభావం చూపలేకపోతున్నాడు. తాజా మ్యాచ్ లో విఫలం అవ్వడం ద్వారా ఐపీఎల్ చరిత్రలోనే ఒక చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఒక ఐపీఎల్ సీజన్ లో కనీసం 7 ఇన్నింగ్స్ లు ఆడిన కెప్టెన్లను పరిగణనలోకి తీసుకుంటే, అక్షర్ పటేల్ యావరేజ్ (6.28) రెండో స్థానంలో ఉంది. ఈ లిస్ట్ లో అగ్రస్థానంలో రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్ షేన్ వార్న్ (2.00 యావరేజ్, 2010 సీజన్) ఉన్నాడు. అక్షర్ తర్వాత ఇయాన్ మోర్గాన్ (11.08), హర్భజన్ సింగ్ (12.00), రవిచంద్రన్ అశ్విన్ (12.75) వంటి వారు ఉన్నారు. భారీ హిట్టింగ్ తో మ్యాచ్ లు గెలిపించాల్సిన కెప్టెన్ ఇలా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం అవ్వడం ఢిల్లీకి పెద్ద మైనస్ పాయింట్ అయింది. ప్రస్తుత ఐపీఎల్ లో బ్యాటర్లు 200 పైచిలుకు స్ట్రైక్ రేట్ తో విరుచుకుపడుతుంటే, అక్షర్ పటేల్ మాత్రం టెస్ట్ మ్యాచ్ ఇన్నింగ్స్ తరహాలో ఆడుతున్నాడు. ఈ సీజన్ లో కనీసం 50 బంతులు ఎదుర్కొన్న ఆటగాళ్లలో అక్షర్ స్ట్రైక్ రేట్ (74.57) అందరికంటే తక్కువ. టీ20 ఫార్మాట్ లో ఇలాంటి బ్యాటింగ్ టీమ్ విజయవకాశాలను దెబ్బతీస్తోంది. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పరుగులు రాబట్టడంలో అతను పూర్తిగా తడబడుతున్నాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో కేకేఆర్ స్పిన్నర్లు సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, వరుణ్ చక్రవర్తి ఆతిథ్య జట్టును ఊపిరి తీసుకోనివ్వలేదు. ఓపెనర్లు పాతుమ్ నిసాంక (50), కేఎల్ రాహుల్ (23) మంచి ఆరంభాన్ని ఇచ్చినా, ఆ తర్వాత వచ్చిన మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు కేకేఆర్ స్పిన్ ఉచ్చులో చిక్కుకున్నారు. సునీల్ నరైన్ ప్రమాదకరమైన సమీర్ రిజ్వీని అవుట్ చేయగా, అనుకుల్ రాయ్ ఒకే ఓవర్లో నిశ్శంక, ట్రిస్టన్ స్టబ్స్ లను పెవిలియన్ పంపి ఢిల్లీ వెన్ను విరిచాడు.ఒకానొక దశలో ఢిల్లీ కనీసం 100 పరుగులు కూడా చేయలేని స్థితిలో ఉంది. ఆ సమయంలో యంగ్ ప్లేయర్ అశుతోష్ శర్మ 28 బంతుల్లో 39 పరుగులు చేసి స్కోరును 142కు చేర్చాడు. అతని పోరాటం లేకపోతే ఢిల్లీ పరువు దక్కేది కాదు. అక్షర్ పటేల్ ఫామ్ పై ఢిల్లీ కోచ్ హేమాంగ్ బదానీ స్పందిస్తూ.. ప్రదర్శన చేయాలి లేదా తప్పుకోవాలి' అనే స్థితిలో జట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ తన తర్వాతి మ్యాచ్ లలో పుంజుకోవాలంటే కెప్టెన్ అక్షర్ పటేల్ బ్యాట్ ఝుళిపించడం చాలా ముఖ్యం.



# యశస్వి జైస్వాల్‌పై రెండేళ్ల నిషేధం



టీమిండియా భవిష్యత్తు స్టార్లుగా వెలుగొందుతున్న యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు ఇప్పుడు అనూహ్యమైన చిక్కుల్లో పడ్డారు. జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వీరిద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయడం క్రీడా వర్గాల్లో పెను సంచలనంగా మారింది. డోపింగ్ పరీక్షల కోసం తమ ఆచూకీ (వేర్ అబౌట్స్-తెలపడంలో విఫలమవ్వడం, అలాగే అధికారులు పరీక్షల కోసం వెళ్లినప్పుడు అందుబాటులో లేకపోవడంతో నాడా ఈ చర్యలు తీసుకుంది. ప్రస్తుతం యశస్వి జైస్వాల్ ఐపీఎల్‌లో బిజీగా ఉండగా.. షఫాలీ వర్మ ప్రపంచకప్ విజయానంతరం విరామంలో ఉంది. అంతర్జాతీయ క్రీడా నిబంధనల ప్రకారం.. 'రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్'లో ఉన్న ప్రతి అథ్లెట్ తమ రోజువారీ షెడ్యూల్‌ను నాడా యాప్‌లో అప్‌డేట్ చేయాలి. దీనిని 'వేర్ అబౌట్స్' అంటారు. అంటే అధికారులు నోటీసు ఇవ్వకుండా ఏ సమయంలోనైనా వచ్చి డోపింగ్ శాంపిల్స్ సేకరించే అధికారం కలిగి ఉంటారు. యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు తాము రిజిస్టర్ చేసిన ప్రదేశాల్లో అధికారులు తనిఖీకి వెళ్లినప్పుడు అక్కడ లేకపోవడంతో దీనిని నిబంధనల ఉల్లంఘనగా నాడా పరిగణించింది. క్రీడాకారులకు ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. 'వేర్ అబౌట్స్ ఫెయిల్యూర్' చట్టం ప్రకారం.. 12 నెలల వ్యవధిలో మూడుసార్లు ఇలా పరీక్షలకు గైర్హాజరైతే.. అది డోపింగ్ టెస్టులో ఫెయిల్ అయిన దానితో సమానంగా పరిగణించబడుతుంది. ఒకవేళ వీరు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోతే.. విచారణ అనంతరం వీరిద్దరిపై గరిష్ఠంగా రెండేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉంది. అదే జరిగితే వీరి కెరీర్ తీవ్రమైన సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది.ఈ నోటీసులు కేవలం ఆ ఇద్దరు ఆటగాళ్లకే కాదు, మొత్తం భారత క్రికెట్‌కే పెద్ద ఆందోళనగా మారాయి. యశస్వి జైస్వాల్ రాజస్థాన్ రాయల్స్ జట్టులో కీలక ఆటగాడు మాత్రమే కాదు.. టీమిండియా ఓపెనింగ్ విభాగంలో విశ్వసనీయమైన ప్లేయర్. అలాగే షఫాలీ వర్మ మహిళా క్రికెట్‌లో విధ్వంసకర బ్యాటర్. వీరిద్దరూ లేకపోవడం అంటే జట్టు బలహీనపడటమే. ముఖ్యంగా ఐపీఎల్ కీలక దశలో ఉండగా యశస్వి జైస్వాల్‌కు ఇటువంటి నోటీసులు రావడం రాజస్థాన్ యాజమాన్యానికి పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతానికి నాడా వీరికి వివరణ ఇచ్చుకోవడానికి కొంత సమయం ఇచ్చింది. తమ ప్రయాణాలు లేదా అత్యవసర కారణాల వల్ల పరీక్షలకు అందుబాటులో లేమని నిరూపించుకోగలిగితే వీరు ఊపిరి పీల్చుకోవచ్చు. లేని పక్షంలో డోపింగ్ విచారణ కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంటుంది. బీసీసీఐ ఈ విషయంలో క్రీడాకారులకు ఎలా మద్దతుగా నిలుస్తుంది, ఈ యువ ఆటగాళు తమ కెరీర్‌ను ఎలా కాపాడుకుంటారు అనేది ఇప్పుడు క్రికెట్ అభిమానులందరిలో ఉత్కంఠ నెలకొంది.

# 'కరుప్పు' చిత్రానికి యూకే సెన్సార్ బోర్డు గ్రీన్ సిగ్నల్

తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'కరుప్పు' విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రానికి బ్రిటన్ సెన్సార్ బోర్డు ఎలాంటి కట్స్ లేకుండా 'అన్ కట్ 15' సర్టిఫికేట్ జారీ చేసింది. మే 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రానికి, ఇప్పటికే భారత సెన్సార్ బోర్డు 'U/A' సర్టిఫికేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. యూకే, యూరప్‌లో ఈ సినిమాను పంపిణీ చేస్తున్న అహింస ఎంటర్‌టైన్‌మెంట్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది."యూకే సెన్సార్ బోర్డు 'కరుప్పు' చిత్రాన్ని వీక్షించి, కట్స్ లేకుండా '15' రేటింగ్ ఇచ్చింది. మే 14న థియేటర్లలో భారీ పండగ వాతావరణం ఖాయం" అని నిర్మాణ సంస్థ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. దర్శకుడు ఆర్జే బాలాజీ అద్భుతంగా సినిమాను తీశారని ప్రశంసించింది. గతేడాది సూర్య పుట్టినరోజున విడుదలైన 'కరుప్పు' టీజర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

ఈ చిత్రంలో సూర్య 'శరవణన్' అనే లాయర్ పాత్రలో, అలాగే 'కరుప్పు' అనే మరో పేరుతో కనిపిస్తారని టీజర్ ద్వారా స్పష్టమైంది. పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలు, పంచ్ డైలాగులతో ఇది పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, యోగి బాబు, నాటి, మలయాళ నటులు ఇంద్రాన్స్, శివాడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, 'బిగిల్', 'జవాన్' వంటి భారీ చిత్రాలకు పనిచేసిన జీకే విష్ణు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం మే 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.






# మనం చేసే పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలి
## : శోభిత ధూళిపాళ

సినీ నటి, హీరో అక్కినేని నాగచైతన్య భార్య శోభిత ధూళిపాళ తన కెరీర్‌తోనే కాకుండా, తన వ్యక్తిత్వంతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. నాగచైతన్యతో వివాహం తర్వాత వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే, వృత్తి పరంగా కూడా ఆమె బిజీగా ఉంటున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రీలత అడెపల్లి, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగు మహిళలను అభినందిస్తూ ఒక ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ జాబితాలో శోభిత పేరును కూడా ప్రస్తావించడం విశేషం. ప్రపంచ వేదికలపై తెలుగు వారి ప్రతిభను చాటుతున్న మహిళలందరినీ ఒకే చోట చేర్చి గౌరవించడం అందరినీ ఆకట్టుకుంది.

శ్రీలత పోస్ట్‌పై శోభిత స్పందిస్తూ తన జీవిత సూత్రాన్ని పంచుకున్నారు. జీవితంలో మనం చేసే ప్రతి పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలని... అప్పుడే ఆ క్షణాలు అర్థవంతంగా ఉంటాయని చెప్పారు. ఇతరుల కోసం కాకుండా, మనకు మనం నిజాయతీగా ఉండటం, మనల్ని మనం గౌరవించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం ద్వారానే సమాజంలో మహిళలు మరింత ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు.

# అది వ్యక్తి విజయం కాదు.. ప్రజా విశ్వాసం
## : విజయ్‌కు మద్దతుగా మంచు మనోజ్‌పోస్ట్

తమిళనాడు రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంది. వామపక్ష పార్టీలు, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) మద్దతు ప్రకటించడంతో టీవీకే కూటమి మ్యాజిక్ ఫిగర్‌ను అందుకుంది. ఈ నేపథ్యంలో విజయ్ త్వరలోనే గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటును కోరనున్నారని తెలుస్తోంది.ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. విజయ్ విజయంపై తన ఆనందాన్ని, అభిప్రాయాలను పంచుకుంటూ మనోజ్ చేసిన వ్యాఖ్యలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. "తమిళనాడులో ప్రజల తీర్పే అత్యున్నత శక్తి. మార్పు కోసం ప్రజలు ఏకం అయితే చరిత్ర కూడా మారిపోతుంది" అని పేర్కొన్నారు. ఎన్నో విమర్శలు, ట్రోల్స్, అడ్డంకులు ఎదురైనా తన తొలి ఎన్నికల్లోనే విజయ్ సత్తా చాటారని కొనియాడారు."దళపతి విజయ్ అనే పేరు ఇప్పుడు సామాన్య ప్రజల్లో ఆశకు ప్రతీకగా మారింది. ప్రజలను గుండెల్లో పెట్టుకునే నాయకులను తమిళనాడు ఎప్పుడూ ఆదరిస్తుంది" అని మనోజ్ పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ విజయం కాదని, మార్పు కోసం ఎదురుచూస్తున్న ప్రజల భావోద్వేగానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. డీఎంకే, ఏఐఏడీఎంకే మళ్లీ ఒక్కటవుతాయన్న ప్రచారాన్ని ఆయన పుకార్లుగా కొట్టిపారేశారు. దశాబ్దాలుగా ప్రజా తీర్పును గౌరవిస్తున్న ఆ పార్టీలకు ప్రజాస్వామ్య




# జీక్యూ కవర్‌పేజీపై కృతి స్టన్నింగ్ లుక్



వెండితెరపై తన అద్భుత నటనతో కోట్లాదిమంది అభిమానుల మనసు గెలుచుకున్న నటి కృతి సనన్ ఇప్పుడు వ్యాపార రంగంలోనూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక -ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026- వేడుకలో -బ్యూటీ అంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్- పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా.. ఒక పారిశ్రామికవేత్తగా కృతి సాధిస్తున్న విజయాలు సినిమా రంగానికి ఆవల తనకు ఉన్న బలమైన పనితనాన్ని నిరూపిస్తున్నాయి. స్కిన్ కేర్ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కృతి ప్రారంభించిన వ్యాపార ప్రయాణం ఇప్పుడు ఒక మైలురాయిని చేరుకుంది.

కృతి సనన్ స్థాపించిన స్కిన్ కేర్ బ్రాండ్ -హైఫన్- అనతి కాలంలోనే సౌందర్య సాధనాల పరిశ్రమలో బలమైన ముద్ర వేసింది. సాధారణంగా సెలబ్రిటీలు బ్రాండ్ అంబాసిడర్లుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు.. కానీ కృతి మాత్రం అందుకు భిన్నంగా ఉత్పత్తుల అభివృద్ధి.. బ్రాండ్ విజన్ .. క్వాలిటీ కంట్రోల్ వంటి విషయాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. శరీరతత్వాన్ని బట్టి హై-పెర్ఫార్మింగ్ సన్‌స్క్రీన్‌లు, బారియర్ రిపేర్ క్రీమ్‌లు - గ్లో బూస్టింగ్ సీరమ్స్ వంటి వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్నారు.




తన వ్యాపారాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో కృతి అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమనే చెప్పాలి. ఈ రంగంలో ఇప్పటికే పోటీపడుతున్న దీపిక పదుకొనే, కత్రిన లాంటి సీనియర్లకు భిన్నంగా కృతి తన బ్రాండ్ ని సక్సెస్ చేయడంలో సఫలమైంది. సామాన్యుల చర్మ సమస్యలను అర్థం చేసుకుంటూ.. అందరికీ అందుబాటులో ఉండే ధరలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో విజయవంతమైంది. ఈ పారదర్శకతే తనను ఒక సక్సెస్ ఫుల్ అంట్రప్రెన్యూర్‌గా నిలబెట్టింది.వ్యాపారవేత్తగా బిజీగా ఉన్నా.. కృతి తన గ్లామర్ ప్రపంచాన్ని ఏమాత్రం విస్మరించడం లేదు. తాజాగా ప్రఖ్యాత -జీక్యూ- మ్యాగజైన్ కవర్ పేజీపై అదిరిపోయే డిజైనర్ లుక్ తో మెరిసిపోయింది. కృతి రెడ్ టాప్- షార్ట్స్ ధరించి ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సమ్మర్ కి అనుగుణంగా ఉండే విభిన్నమైన డిజైనర్ దుస్తులను ధరించి ఫోజులిచ్చింది. ఈ బ్యూటీ ఆకర్షణీయమైన రూపంతో పాటు .. తను షేర్ చేస్తున్న వ్యక్తిగత విషయాలు కూడా నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. తాను మనసున్న -రొమాంటిక్- వ్యక్తినని, ప్రేమ - సంబంధాల విషయంలో నమ్మకానికి, నిబద్ధతకు, నిజాయితీకి తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని ఈ సందర్భంగా కృతి వెల్లడించారు.సినిమా రంగంలో అగ్ర హీరోయిన్‌గా రాణిస్తూనే.. వ్యాపార రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్న కృతి సనన్ ప్రయాణం బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. ఒకవైపు కళాత్మక రంగం.. మరోవైపు సాంకేతికతతో కూడిన స్కిన్ కేర్ బిజినెస్.. రెండింటినీ సమతుల్యం చేస్తూ ఈ బ్యూటీ సాగిస్తున్న ప్రస్థానం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది. పట్టుదల.. స్పష్టమైన విజన్ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని కృతి సనన్ నిరూపిస్తున్నారు. 2026లో కృతి అందుకున్న ఈ పురస్కారం కెరీర్‌లో మరొక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. కాక్ టెయిల్ 2లో కృతి సనన్ నయా గ్లామర్‌లి 2026 జూన్ 19న విడుదల కాబోతున్న -కాక్ టెయిల్ 2- చిత్రంలో కృతి సనన్ అల్లీ అనే అత్యంత స్టైలిష్- బోల్డ్ పాత్రలో కనిపిస్తోంది. ఈ సినిమా 2012 నాటి ఒరిజినల్ చిత్రానికి సీక్వెల్ కాకపోయినా అదే తరహా ఆధునిక స్నేహబంధాలు.. క్రిటికల్ ప్రేమ కథాంశంతో రూపొందుతోంది.

## ప్రేమకు లొంగిపోయిన
# 'రౌడీ జనార్ధన'..
## విజయ్ పుట్టినరోజున ఇంట్రెస్టింగ్ పోస్టర్



విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త చిత్రం 'రౌడీ జనార్ధన' నుంచి చిత్రబృందం ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఈ స్టిల్ మరింత ఆసక్తిని పెంచింది.విడుదల చేసిన ఈ కొత్త పోస్టర్‌లో విజయ్ దేవరకొండ వర్షంలో తడుస్తూ, చేతిలో రివాల్వర్ పట్టుకుని ఉన్నారు. ఓ యువతి పాదాలను ఆయన తన ఛాతీపై ఉంచుకుని, రొమాంటిక్‌గా చూస్తూ కనిపించారు. చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ.. "ప్రపంచంతో పోరాడే మనిషి... కానీ ప్రేమకు మాత్రమే లొంగిపోతాడు. మా రౌడీ జనార్ధన విజయ్ దేవరకొండకు పుట్టినరోజు శుభాకాంక్షలు" అని క్యాప్షన్ జోడించింది.'రాజా వారు రాణి గారు' చిత్రంతో గుర్తింపు పొందిన రవికిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సరసన కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో విజయ్ దేవరకొండ సరికొత్త గెటప్, డైలాగ్ డెలివరీతో మాస్ అవతారంలో కనిపించి అంచనాలు పెంచేశారు.

1980ల కాలంలో తూర్పు గోదావరి జిల్లా నేపథ్యంలో సాగే ఈ కథను తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో డిసెంబర్ లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com